జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528


కృష్ణ | బుధవారం 17 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 144 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం జ్యేష్ఠ మాసం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు సూర్యోదయం సూర్యాస్తమయం 5.26 6.30 శుద్ధ తదియ రా. 6.42 వరకు తదుపరి వ్యాఘాతం రా 1.40 వరకు తదుపరి తదియ యోగం పునర్వసు సా. 5.56 వరకు తదుపరి పుష్యమి కరణం తైతుల మ. 3.11 వరకు తదుపరి గరజి రాజ 2.04 వరకు తదుపరి వనజి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మమత వర్గంతో చర్చించాకే

- టీఎంసీ రెబల్ ఎంపీల విలీనంపై స్పీకర్ నిర్ణయం!
- తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ముదిరిన సంక్షోభం
- తాము ఎన్‌సీపీఐ పార్టీలో విలీనమైనట్లు ప్రకటించిన టీఎంసీ రెబల్ ఎంపీలు
- ఈ విషయంపై త్వరలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకునే ఛాన్స్



## వెలిగొండకు రూ. 905 కోట్లు
# అదనపు నిధులు

ఈ నెలాఖరులోగా నిర్వాసితులకు పరిహారం

క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు



**డోర్నాల**

ఈనెలాఖరులోగా సిఎం చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పరిహారం అందిస్తాం అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నల్లమలసాగర్ రిజర్వాయర్ లో నీళ్ళు నింపడానికి నిర్వాసితుల పునరావాసానికి అదనపు బడ్జెట్ లో రూ. 905 కోట్లు కేటాయించాం అని స్పష్టం చేశారు. మంగళవారం అధికారులతో కలసి డోర్నాల లో వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల్లోకి వెళ్ళి టన్నెల్ లైనింగ్, టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగింపు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్టు లో హెడ్ రెగ్యులేటర్ల - మిగతా 3లో



### ఆధార్?ను కేవలం గుర్తింపు కార్డుగానే ఉపయోగించాలా?

- కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు
- ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగా మాత్రమే ఉపయోగించాలి
- పౌరసత్వ రుజువుగా వాడకూడదంటూ పిటిషన్

# భారత్‌కు ఎకనమిక్ పవర్ హౌస్‌గా ఏపీ



- రెండో నివాసంగా అమరావతిని ఎంచుకోండి
- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
- సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం
- 3 దశాబ్దాలుగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నాం.

**అమరావతి**

భూమి, నీరు, మౌలిక వసతులు, అత్యుత్తమ పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల స్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఏపీదే పేటెంట్ అని, పెట్టుబడులకు ఎంతో సురక్షితమని స్పష్టం చేశారు. ఈ ఏడాది విశాఖలో తలపెట్టిన పార్టనర్షిప్ సమ్మిట్‌కు సన్నాహకంగా సింగపూర్‌లో సీఐఐ నిర్వహించిన బిజినెస్ రోడ్ షోలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి సంబంధాలున్నాయి. సింగపూర్ నిర్మాత లీ - మిగతా 3లో



### నీట్ రీ-ఎగ్జామ్- పేపర్ లీక్ వదంతులను నమ్మొద్దు

- నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఆన్‌లైన్ ప్రచారాలను నమ్మవద్దు
- అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే ఫిర్యాదు చేయాలి
- నీట్ రీ ఎగ్జామ్ వేళ పలు సూచనలు చేసిన ఎన్‌టీఏ
- అందుబాటులో ఆన్‌లైన్ పోర్టల్

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు.. కరచాలనం చేసుకున్న మోదీ, ట్రంప్

- ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సుకు ప్రధాని మోదీ హాజరు
- హర్మూజ్ గుండా చమురు సరఫరా సులభతరమైందన్న ట్రంప్
- రష్యా చమురుపై త్వరలో మళ్లీ ఆంక్షలు విధిస్తామని వెల్లడి




## రేపు పిడుగులతో కూడిన వర్షం



- అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం
- మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం

**అమరావతి**

తూర్పు విదర్భ, తెలంగాణ మీదుగా దక్షిణ కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రేపు పిడుగులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల ఎండ ప్రభావం చూపే వాతావరణ పరిస్థితులు నెలకొనన్నున్నట్లు వెల్లడించారు. బుధవారం విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, ఏలూరు, కష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో - మిగతా 3లో



### జవాబుదారీతనం అనే పరీక్షలో బీజేపీ ఫెయిల్

- ప్రధాన్ కచ్చితంగా రాజీనామా చేయాల్సిందే: ఖర్గే
- టెలిగ్రామ్‌ను బ్లాక్ చేయడం కాదు
- కోట్లాది మంది యువత భవిష్యత్తును బ్లాక్ చేసిన మంత్రిని తొలగించండి
- మోదీ ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు

# నేర నియంత్రణలో గణనీయ పురోగతి


- రెండేళ్లలో శాంతిభద్రతలు, మహిళా రక్షణ, డ్రగ్స్ నియంత్రణలో భేష్
- రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత
- శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదు
- ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోంది



**అమరావతి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల రక్షణ, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల అరికట్టడం, విపత్తుల నిర్వహణ, జైళ్ల సంస్కరణలు, పోలీసు సంక్షేమం వంటి అన్ని రంగాల్లో సమగ్ర సంస్కరణలను చేపట్టి విశేష ఫలితాలు సాధించిందని రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రయోజనాలకు పరిమితమైన వ్యవస్థలను ప్రజా సేవా దక్పథంతో పునర్నిర్మిస్తూ, ప్రజలకు జవాబుదారీగా పనిచేసే పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోందని ఆమె తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, పోలీసు--ప్రజల సమన్వయం, సాంకేతికత వినియోగం, పారదర్శక పరిపాలన, వేగవంతమైన స్పందన, - మిగతా 3లో

# మమత వర్గంతో చర్చించాకే



టీఎంసీ పార్టీ రెబల్ ఎంపీలు తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో (ఎన్‌సీపీఐ) విలీనమయ్యామని, తమకు లోక్‌సభలో ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని స్పీకర్ ఓం బిర్లాను కోరిన నేపథ్యంలో ఆయన నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తిరుగుబాటు చేసిన 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల స్థితిగతులను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పరిశీలిస్తున్నారని, రెండు వర్గాల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ కార్యాలయం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఎంపీల బృందానికి అధికారిక సమావేశం కోసం ఆహ్వానిస్తూ ఈ-మెయిల్ పంపిందని స్పష్టం చేశాయి. తిరుగుబాటు వర్గం కోరిన విలీన అభ్యర్థనపై, పార్టీ అధికారిక నాయకత్వంతో చర్చించిన తర్వాతే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వెల్లడించాయి. కాగా, టీఎంసీ లోక్‌సభ సభ్యుల బృందంలో అధికారికంగా చీలిక ఏర్పడిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ఇటీవలే తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు ప్రకటించారు. తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. తమకు తృణమూల్ మొత్తం ఎంపీల్లో 2/3వంతుకు మించి మెజారిటీ ఉందన్నారు. అందుకే ముందడుగు వేస్తున్నామని, ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏతో కలిసి దేశం కోసం పని చేస్తామని వివరించారు. ఈ పరిణామంపై టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ స్పందించారు. ఈ చర్యను తప్పుదోవ పట్టించేది, అప్రజాస్వామికమని మండిపడ్డారు. టీఎంసీ పార్టీ పూర్తిగా మమతా బెనర్జీ నాయకత్వంలోనే ఉందని స్పష్టం చేశారు. పార్లమెంటరీ స్థాయిలో అసలు ఉనికి లేని పార్టీలో టీఎంసీ రెబల్ ఎంపీలు ఎలా విలీనం అవుతారు? అని ప్రశ్నించారు. పదవుల కోసం రెబల్ ఎంపీలు తమలో తాము కొట్లాడుకుంటున్నారని ఆరోపించారు.

### 'మమతదే టీఎంసీ పార్టీ'

"నిజమైన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మమతా బెనర్జీదే. టీఎంసీ మమతదేనని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నాం. 20 మంది తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు స్పీకర్‌కు ఇచ్చిన లేఖ తప్పుదోవ పట్టించేలా ఉంది. తిరుగుబాటు ఎంపీల బృందం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఇప్పటికే వారిలో అంతర్గత విభేదాలు తలెత్తాయి. ఎవరు మంత్రి కావాలనే విషయంలో ఆ ద్రోహుల (తిరుగుబాటు టీఎంసీ ఎంపీలనుద్దేశించి) మధ్య వివాదం నెలకొంది. రెబల్ ఎంపీలు విలీనం అయిన పార్టీ(నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా)కి పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు, అది గుర్తింపు లేని, రిజిస్టర్ కాని పార్టీ. దానికి ఎలాంటి ఉనికి లేదు. ఆ పార్టీలో తిరుగుబాటు టీఎంసీ ఎంపీల విలీనం ప్రజాస్వామ్యబద్ధం కాదు. " అని కీర్తి ఆజాద్ తెలిపారు.

### వార్తల్లో నిలిచిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా

ఏమాత్రం పేరు ప్రఖ్యాతులు లేని నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. అందుకు ప్రధాన కారణం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి 20 మంది తిరుగుబాటు ఎంపీలు అందులో విలీనం కావాలని నిర్ణయించుకోవడమే. ఈ పార్టీకి ఎంపీ, ఎమ్మెల్యేలు గానీ లేరు. కాగా, 2023లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా బరిలోకి దిగింది. పార్టీ ఫిరాయింపులు చేసే వారిని తిరస్కరించాలన్న నినాదంతో ఆ పార్టీ ఎన్నికల ప్రచారం చేసింది. పోటీ చేసిన మూడు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు రావడం గమనార్హం. నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అధ్యక్షుడిగా బంగాల్‌కు చెందిన ఉట్టియ కుందు ప్రస్తుతం సేవలందిస్తున్నారు. అయితే తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు ఎంపీలు చేసిన ప్రతిపాదనకు స్పీకర్ ఓంబిర్లా ఆమోదముద్ర వేస్తే లోక్‌సభలో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఐదో పెద్ద పార్టీగా నిలుస్తుంది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది.

# జవాబుదారీతనం అనే పరీక్షలో బీజేపీ ఫెయిల్



పేపర్ల లీకేజీ, పరీక్షల అక్రమాలు జరిగినప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం తీవ్ర విమర్శలు చేశారు. సదరు మంత్రిని రాజీనామా చేయమని కోరకపోవడం ద్వారా మోదీ సర్కార్ జవాబుదారీతనం అనే పరీక్షలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జూన్ 21న జరగనున్న నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్?కు ముందు టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని కూడా ఆయన ఎక్స్ వేదికగా తప్పుపట్టారు. "నీట్ రీ-టెస్ట్ కోసం మోదీ సర్కార్ టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా బ్లాక్ చేసింది. కానీ కోట్లాది మంది యువత భవిష్యత్తును బ్లాక్ చేసిన తమ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని రాజీనామాను ప్రధాని మోదీ కోరాలి. దేశంలోని చైతన్యవంతులైన యువత కేవలం ఒక్కటే డిమాండ్ చేస్తున్నారు. అదే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా. ఇది జవాబుదారీతనానికి మొదటి పరీక్షగా మారింది. దురదృష్టవశాత్తు బీజేపీ ఈ పరీక్షలో పూర్తిగా విఫలమైంది."

### మాఫియాను రక్షించే ప్రయత్నం!

"భారత వైమానిక దళాన్ని రంగంలోకి దించడం, టెలిగ్రామ్‌ను బ్లాక్ చేయడం లేదా పేపర్ లీక్? మాఫియాను రక్షించేందుకు చిన్న చేపలను పట్టుకోవడం- ఇవన్నీ మోదీ ప్రభుత్వం చేయాల్సి వస్తోంది. ఎందుకంటే గత 10 ఏళ్లలో 90 పేపర్ లీక్‌లు జరిగాయి. ఈ మోసం, అవినీతి వల్ల 9 కోట్ల మంది యువత నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వం తన వైఫల్యాలను ఇంకెంత కాలం కప్పిపుచ్చుకుంటుంది" అని ఖర్గే ప్రశ్నించారు. పరీక్షల్లో జరిగిన అక్రమాల వల్ల దాదాపు అరడజను మంది యువకులు ప్రాణాలు తీసుకున్నారని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. "మోదీ ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. తమ పిల్లలను రిక్రూట్‌మెంట్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు భారీగా అప్పులు చేసిన ఎంతో మంది తల్లిదండ్రులు ఉన్నారు. తీరా చూస్తే, ఒకదాని తర్వాత ఒకటిగా నీట్, ఎస్ఎస్‌సీ, యూజీసీ-నెట్, సీయూఈటీ, ఇతర పరీక్షల పేపర్లు లీక్ అవుతున్నాయి" అని ఖర్గే విమర్శించారు. "పరిస్థితి ఎంత వరకు వచ్చిందంటే, సీబీఎస్?ఈ ఫలితాల్లో ఎంత మోసం జరిగిందంటే, ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ ప్రభుత్వ తీరును బట్టబయలు చేశారు. ఇక ఇప్పుడు అత్యంత విశ్వసనీయతకు చిహ్నంగా భావించే యూపీఎస్?సీ పరీక్ష కూడా ఆరోపణల పరిధిలోకి వచ్చింది" అని ఖర్గే ఆరోపించారు.

### రాహుల్ గాంధీ విద్యార్థి సదస్సులు

పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాల నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ మొదటి నుంచి డిమాండ్ చేస్తోంది. మరోవైపు ఈ విషయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకాన్ని ఏకం చేసే ప్రయత్నాల్లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జూన్ 17 నుంచి రాజస్థాన్?లోని కోటా నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థి సదస్సులు నిర్వహించనున్నారు.

### ప్రతి ఒక్కరూ విద్యార్థులకు అండగా నిలవాలి: ప్రియాంక గాంధీ

పేపర్ లీకేజ్, పరీక్షల అక్రమాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తన సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారు విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను, ఆవేదనను అర్థం చేసుకోవాలని ఆమె అన్నారు. "ప్రజా బాధ్యత కలిగిన మనమందరం విద్యార్థులకు అండగా నిలబడాలి. వారు ఎలాంటి ఇబ్బందులు, బాధలు అనుభవిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఇక్కడ ప్రతి పేపరూ లీక్? అవుతోంది. వారి తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు. ఈ సమస్య ఏదో ఒక చోట, ఒకరికి మాత్రమే జరిగింది కాదు. ఇది తక్షణం పరిష్కరించాల్సిన ఒక లోతైన వ్యవస్థాగత సమస్య. మనం కచ్చితంగా మార్పు తీసుకురావాలి." విద్యార్థుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, పదేపదే జరుగుతున్న పరీక్షల అక్రమాలు, లీకేజీల వల్ల వారి తల్లిదండ్రుల కష్టార్జితం వృథా కాకుండా చూడడానికి పరీక్షల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రియాంక గాంధీ నొక్కిచెప్పారు.

# నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ వదంతులను నమ్మొద్దు



నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్‌కు సమయం దగ్గరపడుతున్న తరుణంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అలర్ట్ జారీ చేసింది. ప్రశ్నా పత్రాల లీకేజీ వదంతులను నమ్మవద్దని విద్యార్థులను సూచించింది. అలాగే, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను కోరింది. నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే, మోసపూరిత ప్రచారాలకు అడ్డుకట్ట వేయడానికి ఎన్‌టీఏ ఒక ప్రత్యేకమైన ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఎవరైనా ఎగ్జామ్ ప్రశ్నాపత్రాలు ఇస్తామని డబ్బులు అడిగినా, లేదా లీక్ అయిందని తప్పుడు ప్రచారం చేసినా నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది. అటువంటి మోసగాళ్లపై సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఏ హెచ్చరించింది.

### ఆన్‌లైన్ మోసాలపై నిఘా

ఇదిలా ఉండగా, నీట్ రీ ఎగ్జామ్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసేందుకు అధికారులు అన్ని రకాలు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఆన్‌లైన్ మోసాలపై పర్యవేక్షణను కఠినతరం చేశారు. నీట్ పరీక్షా పత్రాలు తమ వద్ద ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తూ, అభ్యర్థులను మోసం చేయడానికి కొన్ని మోసపూరిత ముఠాలు, సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రయత్నిస్తున్నాయని ఎన్‌టీఏ తెలిపింది. అయితే, పరీక్షకు ముందే ప్రశ్నపత్రం ఎవరికీ అందుబాటులో ఉండదని, పేపర్ తయారీ, నిల్వ, రవాణా వంటి ప్రక్రియల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సంస్థ మరోసారి స్పష్టం చేసింది.

### అందుబాటులో అడ్మిట్ కార్డులు

ఇక, నీట్ అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్ ప్రక్రియ ప్రారంభమైంది. వెబ్‌సైట్ ప్రారంభమైన మొదటి 24 గంటల్లోనే 10 లక్షల మందికి పైగా అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నారని ఎన్‌టీఏ పేర్కొంది. కొన్నిచోట్ల డౌన్‌లోడ్ లింక్ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిసింది. అయితే, సాంకేతిక సమస్యలు, సర్వర్‌పై అధిక భారం కారణంగానే ఈ సమస్య తలెత్తినట్లు ఎన్‌టీఏ తెలిపింది. సమస్యలను పరిష్కరించే దిశగా తమ బృందం పనిచేస్తుందని పేర్కొంది.

మరోవైపు, రీఫండ్ విషయంలోనూ అభ్యర్థులకు ఎన్?టీఏ పలు సూచనలు చేసింది. అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే ముందు, తమ బ్యాంక్ ఖాతా వివరాలను సరిచూసుకోవాలని అభ్యర్థులకు సూచించింది. కాగా, దేశవ్యాప్తంగా జూన్ 21న నీట్ రీ ఎగ్జామ్ జరగనుంది. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు.

### 15 నిమిషాల పొడగింపు

ఇక, పరీక్ష నియమావళిలో ఎన్?టీఏ కొన్ని మార్పులు చేసింది. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా సమయాన్ని మరో 15 నిమిషాలు పొడగిస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. పరీక్ష ప్రారంభానికి ముందు, తర్వాత ఇన్విజిలేషన్? ప్రక్రియకు పెంచిన సమయం ఉపయోగపడుతుందని తెలిపింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు పరీక్ష జరగనున్నట్లు పేర్కొంది. అయితే, అభ్యర్థుల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ పేర్కొంది. వీటితోపాటు ప్రశ్నపత్రం బుక్‌లెట్‌లో రఫ్ వర్క్‌కోసం కేటాయించిన పేజీల సంఖ్యను, రెండు నుంచి నాలుగుకు పెంచినట్లు తెలిపింది. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రశ్నాపత్రం మొదట్లో, చివర్లో రెండేసి రఫ్ పేపర్లను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

### టెలిగ్రామ్‌పై ఆంక్షలు

మరోవైపు, ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్టవేయాలనే లక్ష్యంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో టెలిగ్రామ్ యాక్సెస్‌ను జూన్ 22 వరకు తాత్కాలికంగా ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. ఎన్‌టీఏ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, నీట్ రీ ఎగ్జామ్?కు ముందు తప్పుడు ప్రచారాలు, వ్యవస్థీకృత మోసాల నెట్‌వర్క్‌లను నిరోధించడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఏజెన్సీ తెలిపింది.

## ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగానే ఉపయోగించాలా?

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ జారీ చేసే ఆధార్ కార్డులను పౌరసత్వం, స్థానికత, నివాస చిరునామా రుజువులుగా ఉపయోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందనను కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన ధర్మాసనం, అడ్వకేట్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ పిటిషన్‌ను ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఇలాంటి ఇతర కేసులతో జత చేసింది. ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగా ఉపయోగించేలా పరిమితం చేయాలని పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ కోరారు. దీనిని పౌరసత్వం, స్థానికత, చిరునామా, పుట్టిన తేదీకి రుజువుగా వాడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఎన్నికల సంఘానికి కూడా తగిన ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును కోరారు. న్యాయవాది అశ్వినీ దూబే ద్వారా ఈ పిటిషన్?ను సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు ఫారమ్‌లో పుట్టిన తేదీ, నివాస రుజువుగా ఆధార్‌ను ఉపయోగించడానికి పిటిషనర్ సవాల్ చేశారు. ఇది ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్? 9, ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్‌పీఏ)- 1950లోని సెక్షన్? 23(4), రాజ్యాంగంలోని ఆర్టికల్? 14కు విరుద్ధమని పేర్కొన్నారు.

### అక్రమ చొరబాటుదారులకు వరంగా మారింది!

"ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 చాలా స్పష్టంగా ఆధార్ అనేది పౌరసత్వం లేదా స్థానికతకు రుజువు కాదు అని చెబుతోంది. అలాగే 2023 ఆగస్టు 22 నాటి యూఐడీఏఐ నోటిఫికేషన్ కూడా ఆధార్ అనేది గుర్తింపునకు మాత్రమే రుజువు, పౌరసత్వం, చిరునామా, పుట్టిన తేదీకి కాదు అని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ పాఠశాల ప్రవేశాలు, ఆస్తి కొనుగోళ్లు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సుల కోసం వయస్సు, పౌరసత్వం, స్థానికత రుజువుగా ఆధార్‌ను ఉపయోగిస్తున్నారు. అంతేకాదు కొత్త ఓటరు నమోదు దరఖాస్తు ఫారమ్ (ఫారమ్-6)లో పుట్టిన తేదీ, నివాస రుజువుగా కూడా వాడుతున్నారు. దీని వల్ల చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్?ను ఉపయోగించి వివిధ రకాల అధికార పత్రాలు పొందుతున్నారు" అని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫారమ్-6 కింద చేస్తున్న వెరిఫికేషన్ విధానం చాలా లోపభూయిష్టంగా ఉందని, సరైన పత్రాలు లేని వ్యక్తులు కూడా ఓటర్ల డేటాబేస్?లో చేరిపోయే ప్రమాదం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. అందుకే ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించే వెరిఫికేషన్ విధానాన్ని సమూలంగా పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు. ఈ సంస్కరణలను పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో పాటు, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన హై-పవర్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### విదేశీయులు కూడా ఆధార్ పొందవచ్చు!

ఆధార్ చట్టం ప్రకారం, విదేశీ పౌరులతో సహా దేశంలోని నివాసితులు అందరూ ఆధార్ కార్డు పొందే హక్కు ఉందని పిటిషనర్ అన్నారు. ఓ వ్యక్తి ఒక ఏడాదిలో 182 రోజులు భారతదేశంలో నివసిస్తే, ఆధార్ కార్డు పొందడానికి అర్హత వచ్చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అద్దె ఒప్పందాలు, స్థానిక అధికారుల సిఫారసులు వంటి పత్రాల ఆధారంగా ఎన్‌రోల్మెంట్ కేంద్రాల నుంచి ఆధార్ పొందవచ్చని తెలిపారు. అందుకే ఈ లూప్? హోల్స్‌ను ఆసరాగా చేసుకొని అక్రమ వలసదారులు, చొరబాటుదారులు ఆధార్?ను సంపాదిస్తున్నారని, ఆ తర్వాత దానిని ఉపయోగించి ఓటరు గుర్తింపు కార్డుతో సహా ఇతర గుర్తింపు పత్రాలను కూడా సులభంగా పొందగలుగుతున్నారని తన పిటిషన్?లో పేర్కొన్నారు. కనుక ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 23(4) ప్రకారం, ఆధార్?ను కేవలం గుర్తింపును నిరూపించుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, వయస్సు, నివాసానికి రుజువుగా వాడకూడదని పిటిషనర్ పేర్కొన్నారు. ఆధార్ ఉపయోగించి దేశంలోకి చొరబడుతున్న అక్రమ వలసదారుల వల్ల ఎన్నికల్లో పారదర్శకత లేకుండా పోతోందని అన్నారు. జనాభా మార్పులు (డెమోగ్రాఫిక్ ఛేంజ్) వస్తున్నాయని, దేశ భద్రతకు తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు.. కరచాలనం చేసుకున్న మోదీ, ట్రంప్

ఫ్రాన్స్‌లోని ఇవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కీలకమైన 'ఔట్‌రీచ్ సెషన్'లో భాగంగా ఆయన ప్రపంచ నేతలతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పరం కరచాలనం చేసుకుని, ప్రత్యేకంగా చర్చించుకోవడం విశేషం. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుపై త్వరలోనే అమెరికా మళ్లీ ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఇటీవలే కుదిరిన ఒప్పందం కారణంగా హర్మూజ్ జలసంధి గుండా చమురు సరఫరా సులభతరమైందని, ఇది రష్యాపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పిస్తుందని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో మాస్కోపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేందుకు జీ7 దేశాలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సాధారణంగా జీ7 సభ్య దేశాలు, తాము ఆహ్వానించిన ఇతర దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ఔట్‌రీచ్ సెషన్‌ను నిర్వహిస్తాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక ఆర్థిక, రాజకీయ సవాళ్లపై విస్తృతంగా చర్చించి, సరైన పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.

## టెలిగ్రామ్‌పై కేంద్రం కీలక నిర్ణయం నీట్ పరీక్ష అయ్యే వరకు బ్యాన్

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్?కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రం లీక్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు, తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకు మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించింది. 2026 జూన్ 22 వరకు దేశంలో టెలిగ్రామ్ సేవల పరిమితం చేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చేసిన సిఫార్సుల మేరకు, సమాచార సాంకేతిక చట్టం-2000లోని సెక్షన్ 69ఏ కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. జూన్ 21న జరగనున్న నీట్ రీ-ఎగ్జామ్? రోజుతో పాటు ఆ తర్వాతి రోజు వరకు ఈ పరిమితులు అమల్లో ఉంటాయి. పరీక్షలు రాసే విద్యార్థులను మోసం చేస్తున్న గ్రూపులు టెలిగ్రామ్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నాయని, అందుకే ఈ చర్యలు చేపట్టినట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. అయితే టెలిగ్రామ్‌లో ఇప్పటికే పంపిన సందేశాలను తర్వాత సవరించే సదుపాయాన్ని కూడా జూన్ 30 వరకు భారతదేశంలో నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పరీక్ష ముగిసిన తర్వాత అసలు ప్రశ్నాపత్రాలను పాత సందేశాల్లో జతచేసి, అవి ముందుగానే లీక్ అయ్యాయని తప్పుడు ఆధారాలు సృష్టించే ఘటనలు ఇటీవల పెరిగినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. ఈ ఫీచర్‌ను దుర్వినియోగం చేస్తూ కొందరు నిర్వాహకులు పరీక్ష అనంతరం అసలు ప్రశ్నాపత్రాన్ని పాత పోస్టుల్లో జతచేసి, వాటి స్క్రీన్‌షాట్లను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని తెలిపింది. టెలిగ్రామ్‌ను విద్య, ఉద్యోగ, వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే లక్షలాది మంది వినియోగదారులకు ఈ నిర్ణయం కొంత అసౌకర్యం కలిగించవచ్చని ఎన్‌టీఏ అంగీకరించింది. అయితే పరీక్షల పారదర్శకత, భద్రత కోసం ఈ చర్యలు తప్పనిసరి అయ్యాయని తెలిపింది.

### జూన్ 21న రీ-ఎగ్జామ్

దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో ఆ పరీక్షను రద్దు చేశారు. దీంతో లక్షలాది మంది వైద్య విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. ఈ నేపథ్యంలో జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు వార్తలు వచ్చాయి. అయినా సరే రీటెస్ట్ పేపర్ కూడా లీక్ అయిందంటూ వదంతులు వ్యాపించాయి. వాటిని ఇప్పటికే ఎన్‌టీఏ ఖండించింది. నీట్ రీ-ఎగ్జామ్? నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే జూన్ 21న జరుగుతుందని స్పష్టం చేసింది. పరీక్షకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక ఎన్‌టీఏ ప్రకటనలు, వెబ్‌సైట్‌ను మాత్రమే నమ్మాలని సూచించింది. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్న తప్పుడు సమాచారాన్ని, పేపర్ లీక్ ప్రకటనలను పూర్తిగా విస్మరించాలని కోరింది.

# జగన్ కొత్త టీమ్...

**నెల్లూరు :** జగన్మోహన్ రెడ్డికి ఒక కోర్ టీం ఉంది. చాలా దగ్గరగా మెలిగే ఒక బృందం ఉంది. ఆయన చుట్టూ ఒక రక్షణ కవచంలా ఉంటుంది. ఆయన రాజకీయాల్లో యాక్టివ్ అయిన తర్వాత? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత.. అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కోర్ కమిటీ లో కీలక వ్యక్తులు చేరుతూ వచ్చారు. నాగేశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడిగా ఉండేవారు. కృష్ణమోహన్ రెడ్డి ఓ ఎస్ డి గా వ్యవహరించేవారు. సీఎంగా మారిన తర్వాత ధనుంజయ రెడ్డి ఆయనకు వ్యక్తిగత కార్యదర్శిగా ఉండేవారు. సజ్జల రామకృష్ణారెడ్డి సలహాదారుడిగా మెలిగారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అయితే గట్టి మద్దతుదారుడిగా నిలిచారు. కానీ తాజాగా వీరందరినీ పక్కనపెట్టి కొత్త టీం ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నారట జగన్మోహన్ రెడ్డి. ఇటీవల జరిగిన పరిణామాలతో ఆయన కలత చెందారట. చుట్టూ వీరిని ఉంచుకొని రాజకీయాలు చేయలేనని భావించి.. కొత్త టీం ను రంగంలోకి దించేందుకు సిద్ధమయ్యారట. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయంతో జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీ పై అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. వారి తీరుతోనే పార్టీ నేతలకు అధినేతకు మధ్య గ్యాప్ వచ్చిందని విమర్శలు వచ్చాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడే జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోర్ టీం పై అనేక రకాల ఫిర్యాదులు ఉన్నాయి. కానీ అధికారంలో ఉన్నప్పుడు ఇవి సహజం అని చాలా లైట్ తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అటు అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఈ కోర్ టీం కూటమి ప్రభుత్వానికి టార్గెట్ అయింది. అయితే తనకు అండగా నిలిచినందునే ప్రభుత్వం టార్గెట్ చేసిందని భావించారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఎప్పుడైతే మద్యం కుంభకోణంలో నమ్మలేని నిజాలు బయటపడ్డాయో అప్పటినుంచి ఆలోచనలో పడ్డారు. సాధారణంగా అధికార పార్టీ అంటేనే అవినీతి అనేది ఉంటుంది. ఆ ఆరోపణలు కూడా వస్తుంటాయి. అదే మాదిరిగా తన చుట్టూ ఉన్న కోర్ టీం పై అవినీతి ఆరోపణలు వచ్చి ఉంటాయని జగన్మోహన్ రెడ్డి భావించారు. కానీ ఒక్కొక్కరి అక్రమ సంపాదనను ప్రత్యేక దర్యాప్తు బృందం బయటపెడుతోంది. మరోవైపు కేంద్ర సంస్థ ఈడీ సైతం వెల్లడిస్తోంది. తన వ్యక్తిగత సహాయకుడి వద్ద వందల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడేసరికి జగన్ సైతం ఆశ్చర్యపోయారట. తాను ఎంతో నమ్మిన అధికారులుగా తన వద్ద పెట్టుకున్న వారు సైతం భారీగా పోగేసుకోవడాన్ని జగన్మోహన్ రెడ్డి గుర్తించారట. అయితే అత్యంత వీర విధేయుడుగా మెలిగిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ సంపాదన చూసి ఆశ్చర్యపోయారట. సజ్జల రామకృష్ణారెడ్డి శిబిరం చేతికి మట్టి అంటకుండా చేసిన దోపిడీ గురించి తెలుసుకొని జగన్ బాధపడ్డారట. ఇంతకాలం ఇటువంటి వారిని చుట్టూ పెట్టుకున్నానా? అని బాధపడుతున్నారట. అందుకే కోర్ టీం మార్చాలన్న నిర్ణయానికి వచ్చారట. వచ్చే ఏడాది పాదయాత్రకు సిద్ధపడుతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఆ సమయానికి తన చుట్టూ ఉన్న టీం ను మార్చే పనిలో ఉన్నారట. గతంలో విజయసాయిరెడ్డి ఉండేవారు. ఆయన సైతం బయటకు వెళ్లిపోయారు. అయితే ఇప్పుడు నమ్మకస్తులుగా భావించిన కోర్ టీం నట్టేట ముంచెయ్యడంతో జగన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే జగన్ కొత్త టీం లో ఎవరు చేరుతారు అనేది ఇప్పుడు ప్రశ్నార్థకం. రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో జగన్ కోర్ టీంలో ఎవరు చేరుతారు? అనే సందేహాలు కూడా ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో.




# టీజీ వర్సెస్ బైరెడ్డి
# లేటెస్ట్ గా వెంకటేష్ ఎంట్రీ

**కర్నూలు :** కర్నూలు రాజకీయాలు వేడెక్కాయి. టీజీ భరత్, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మధ్య మొదలైన వివాదంలోకి టీజీ వెంకటేష్ ఎంట్రీ ఇచ్చారు. సిద్ధార్థ్ రెడ్డి నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలంటూ టీజీ వెంకటేష్ పరోక్షంగా హెచ్చరించారు. ఆయన తాత తనకు బాగా పరిచయమని.. ఆ పరిచయంతోనే మంచిగా మాట్లాడేది నేర్చుకోమని చెప్తున్నానని సలహా ఇచ్చారు. ఇలాగే మాట్లాడితే తాము ఊరుకున్నా.. తమ కార్యకర్తలు నాలుక కట్ చేస్తారంటూ వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ రాజకీయాలు వేడెక్కాయి. వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి, టీజీ కుటుంబానికి మధ్యన మాటల యుద్ధం నడుస్తోంది, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి వర్సెస్ టీజీ భరత్ గా మొదలైన కర్నూలు రాజకీయం.. ఇప్పుడు మరో టర్న్ తీసుకుంది. ఇందులోకి మంత్రి టీజీ భరత్ తండ్రి టీజీ వెంకటేష్ ఎంట్రీ ఇచ్చారు. టీజీ భరత్, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మధ్య మొదలైన ఈ సవాళ్లు– ప్రతి సవాళ్లలోకి టీజీ వెంకటేష్ ప్రవేశించారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పేరు ప్రస్తావించకుండానే స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎగిరెగిరి పడినవాళ్లంతా చల్లారిపోయారని.. మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని టీజీ వెంకటేష్ హెచ్చరించారు. ”కొంతమంది అప్పుడప్పుడూ ఎగిరిపడుతుంటారు. ఇటీవలే ఒకడు ఎగిరిపడ్డాడు. ఆ అబ్బాయికి సంవత్సరం కిందటే ఓసారి మాటల్లో చెప్పా. నీ పేరు అందరికీ తెలిసింది. భవిష్యత్తు బాగుంటుంది. జాగ్రత్తగా మాట్లాడి, నోరుపారేసుకోకుండా బాగా మాట్లాడేది నేర్చుకోమని చెప్పా. ఎక్కడో వారిపై ప్రేమ ఉండేది. ఎందుకంటే వాళ్ల తాత నాకు క్లోజ్. చాలా సంవత్సరాలు కలిసి మెలిసి ఉన్నాం. ఆ పరిచయాలతోనే చెప్పా. కుటుంబంలో నికృష్టుడు పుడుతుంటారు. మంచి కుటుంబాల్లోనూ దరిద్రులు పుడుతుంటారు. అలాంటి వారికి బుద్ధి చెప్పే విధానాలు వేరుగా ఉంటాయి. ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు ఇలా చూస్తాం.”” రాయలసీమలో మీసాలు తిప్పుకున్నోళ్లంతా, మీసాలు దింపుకుని మాతో సహకరించారు. ఏదో వందమంది రౌడీలను వేసుకుని ఎగిరిపడుతున్నారు. ఆ పిల్లోడికి చెప్పేదొక్కటే. వాళ్లు 100 మందిని తెస్తే మేము వేయిమందిని తెస్తాం. వాళ్లు వేయిమందిని తెస్తే మేము పదివేల మందిని తేగలం.. 10 వేల మందిని తెస్తే.. లక్ష మందిని తెస్తాం. వాళ్లు లక్ష రూపాయలు ఖర్చుచేస్తే.. నేను కోటి రూపాయలు ఖర్చు చేయగలను. నోరు పారేసుకుంటే మేమేమీ చేయకపోయినా.. మా కార్యకర్తలు ఎవరో ఒకరు నాలుక కట్ చేస్తారు.. జాగ్రత్తగా ఉండాలి” అంటూ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి టీజీ వెంకటేష్ వార్నింగ్ ఇచ్చారు. కర్నూలు చెందిన సతీష్ అనే దళిత యువకుడు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే సతీష్ కుటుంబానికి ఓ ఫార్మా కంపెనీ నుంచి డబ్బులు అందాయంటూ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఆరోపించటంతో ఈ వ్యవహారం మొదలైంది. సతీష్ కుటుంబానికి న్యాయం చేయాలని అడుగుతున్నందుకు అధికార పార్టీ తనను బెదిరిస్తోందన్న బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి.. ఈ క్రమంలోనే టీజీ భరత్ మీద అవినీతి ఆరోపణలు చేశారు. అయితే బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి టీజీ భరత్.. సిద్ధార్థ్ రెడ్డిని జోకర్ అంటూ విమర్శించారు. సిద్ధార్థ్ రెడ్డి మీద పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చిన టీజీ వెంకటేష్.. నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలంటూ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు

# దాడి వీరభద్రరావు దారెటు..

**విశాఖపట్టణం :** ఉమ్మడి విశాఖ జిల్లాలో తెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా దాడి వీరభద్రరావు ఉన్నారు. ఆయన 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అలా వరసగా నాలుగు సార్లు గెలిచి అనేక మంత్రిత్వ శాఖలను నిర్వహించిన దాడి 2007 నుంచి 2013 దాకా శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. అయితే ఆయన వైసీపీలోకి వెళ్ళడంతో ఆయన రాజకీయ జీవితం మీదనే కాకుండా కుమారుడి రాజకీయ భవిష్యత్తు మీద కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో అయ్యన్నపాత్రుడితో సరిసమానంగా దాడి వీరభద్రరావు 1980, 1990 దశకంలో రాణించారు. ఇద్దరికీ మంత్రి పదవులు ఇచ్చి ఎన్టీఆర్ గౌరవించారు. అలాగే కీలక శాఖలను కూడా ఈ ఇద్దరు నేతలూ చూశారు. పూర్వాశ్రమంలో హిందీ మాస్టార్ గా పనిచేసిన దాడి అంటే ఎన్టీఆర్ కి ప్రత్యేకమైన అభిమానం ఉంది. అందుకే ఆయనకు కీలక స్థానం పార్టీలో కల్పించారు. ఇదిలా ఉంటే పార్టీ పదవులలో కూడా దాడికి ప్రముఖ స్థానం ఉంటూ వచ్చింది. అయితే ఆయన 2013లో తన ఎమ్మెల్సీ పదవిని రెన్యువల్ చేయలేదన్న కారణంతో టీడీపీని వీడారు. రాజకీయంగా అదే పెద్ద పొరపాటు అని ఆయన వర్గీయులు చెబుతున్నారు. అనకాపల్లిలో దాడి వీరభద్రరావు తన హవాను



దశాబ్దాల పాటు చాటుకుంటూ వచ్చారు. ఎపుడైతే ఆయన టీడీపీని వీడారో నాటి నుంచే ఆయన ప్రాభవం తగ్గుతూ వచ్చింది. వైసీపీలో కూడా సరైన అవకాశాలు దక్కలేదు. దాంతో 2024 ఎన్నికల ముందు తిరిగి టీడీపీలో దాడి వీరభద్రరావు చేరారు. అయితే ఆయన కుమారుడు దాడి రత్నాకర్ కి అనకాపల్లి టికెట్ ఆశించినా దక్కలేదు. అయితే 2029 ఎన్నికల మీదనే దాడి కుటుంబం ఆశలు పెట్టుకుంది అని అంటున్నారు. అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి వారసులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా టీడీపీ సంకేతాలు పంపించింది. దాంతో దాడి లాంటి సీనియర్లలో కొత్త ఆశలు మొలకెత్తుతున్నాయని అంటున్నారు. తన వారసుడిని కూడా ఎమ్మెల్యేగా చూడాలని దాడి మాస్టారు ఆశ పడుతున్నారు. అనకాపల్లిలో టీడీపీ బలంగా ఉంది. ఇక దాడికి ప్రత్యేక వర్గం ఉంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల మీద ఫోకస్ పెట్టి దాడి కుటుంబం పనిచేస్తోంది. అయితే అనకాపల్లిలో టీడీపీకి ఎంతో మంది నాయకులు ఉన్నారు. టికెట్ కోసం భారీ పోటీ ఉంది. దాడి పార్టీని వీడాక చాలా మంది నాయకులు తయారయ్యారు. ఈ నేపథ్యంలో వారిని అందరినీ దాటుకుని అధినాయకత్వం మన్ననలు అందుకోవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదని అంటున్నారు. ఇక పార్టీలో అవకాశాలు దక్కాలీ అంటే విధేయత కొలమాంగా చూస్తున్నారు. అలాగే పార్టీ కోసం కష్టించి పనిచేసే వారికే పట్టం కడుతున్నారు. మరి దాడి కుటుంబానికి న్యాయం జరుగుతుందా అన్నదే ఆయన అనుచరుల ఆలోచనగా ఉంది. మాస్టార్ రాజకీయ వారసత్వం కొనసాగాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నప్పటికీ అనకాపల్లి టీడీపీ రాజకీయం మాత్రం అంత సానుకూలంగా లేదని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## భారత్‌కు ఎకనమిక్ పవర్ హౌస్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

క్వాన్ యూ అంటే నాకు చాలా అభిమానం. 3 దశాబ్దాలుగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇచ్చింది. బ్లూ, గ్రీన్ రాజధానిగా ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను సింగపూర్ రూపొందించి అందించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతం అని స్పష్టం చేస్తున్నా. సింగపూర్ పారిశ్రామిక వేత్తలు అమరావతిని, ఆంధ్రప్రదేశ్‌ను రెండో నివాసంగా ఎంచుకోవాలి.’ అని అన్నారు. ‘ఏపీలో పరిశ్రమలకు భూమి కేటాయింపు, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నాం. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ అయిన ఆర్సెలార్ మిట్టల్‌కు అనతికాలంలోనే అన్ని అనుమతులు వేగంగా ఇచ్చాం. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుంది. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా హబ్ కూడా ఏర్పాటు అవుతోంది. ఆ సంస్థకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించాం. పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నాం. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయి. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7 వేల కోట్లతో శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించనుంది. నైపుణ్యం ఉన్న మానవ వనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్సిటీనీ కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ విస్తృతి పెరిగింది. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయి. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవల్ని అందిస్తున్నాం. వికసిత్ భారత్ 2047 స్వర్ణాంధ్ర 2047 విజన్ కు రూపకల్పన చేశాం. త్వరలోనే భారత ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారుతుంది. ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. అమరావతిని ఎడ్యుకేషన్, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయటంతో పాటు దేశంలోని ప్రధాన నగరాలను కనెక్ట్ చేస్తాం. హైస్పీడ్ రైల్ నెట్వర్క్ కూడా అమరావతిని హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలను కనెక్టు చేస్తుంది. బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతిని నిర్మించటం తోపాటు ఈవీల వినియోగం, గ్రీన్ ఎనర్జీని వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతిలోనే ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేస్తున్నాయి అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి పి.నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఈడీబీ సీఈఓ షన్మోహన్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు పిడుగులతో కూడిన వర్షం

-మొదటిపేజీ తరువాయి

కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. మరోవైపు ఎండ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు.

## నేర నియంత్రణలో గణనీయ పురోగతి

-మొదటిపేజీ తరువాయి

చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, నేరం జరగకుండా ముందుగానే నిరోధించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల భద్రత, మహిళల గౌరవం, యువత భవిష్యత్తు, సమాజ శాంతి కోసం రాజీపడకుండా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన నిఘా వ్యవస్థలు, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, అంతర్‌శాఖ సమన్వయాన్ని మెరుగుపర్చడం ద్వారా రాష్ట్రంలో మొత్తం నేరాల శాతం సుమారు 14.1 శాతం మేర తగ్గిందని మంత్రి తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెరీ ?స ఆధారిత విశ్లేషణ, డిజిటల్ నిఘా వ్యవస్థల ద్వారా ఇన్విజిబుల్ పోలీసింగ్ ను అమలు చేస్తూ నేరాలను ముందుగానే గుర్తించి నిరోధించే దిశగా ప్రభుత్వం విజయవంతంగా ముందుకు అడుగులు వేసిందన్నారు. నేరస్థుల కదలికలను పర్యవేక్షించడం, ఆధారాలను వేగంగా సేకరించడం, విచారణలను వేగవంతం చేయడం ద్వారా శిక్షల శాతం పెరిగేలా చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. పోక్సో కేసులను ప్రభుత్వం అత్యంత సున్నితమైన అంశంగా పరిగణిస్తూ చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బందాలు, వేగవంతమైన ఫోరెన్సిక్ పరీక్షలు, ప్రత్యేక ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు బాధితులకు మానసిక, సామాజిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. ఇప్పటివరకు 2,293 మంది చిన్నారులకు కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించబడ్డాయని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తోందన్నారు. సైబర్ వార్ రూమ్స్ ఏర్పాటు, బ్యాంకులు, టెలికాం సంస్థలతో సమన్వయం, 1930 సైబర్ హెల్ప్‌లైన్, ఆన్ లైన్ మోసాలపై రియల్ టైమ్ స్పందన వంటి చర్యల ఫలితంగా సుమారు ?247 కోట్ల ప్రజల సొమ్మును మోసగాళ్ల బారిన పడకుండా రక్షించడం జరిగిందన్నారు. సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు కూడా విస్తతంగా నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజి మదుసూధన రెడ్డి, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార విశ్వజిత్, ఎస్.పి.ఎఫ్. డిజి డా.త్రివిక్రమ వర్మ, హోం శాఖ స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ ఛీఫ్ ఐజి రవికష్ణ, ఐజిలు శ్రీకాంత్, రాజకుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ఎండి ప్రకర్ జైన్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ వెంకట రమణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వెలిగొండకు రూ. 905 కోట్లు అదనపు నిధులు

-మొదటిపేజీ తరువాయి

రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్ పనులు పూర్తి చేశాం అని తెలిపిన మంత్రి నిమ్మల కొల్లంవాగు నుండి 1 టిఎంసి నీరు టన్నెల్స్ లోకి చేరేలా 1.80లక్షల క్యూబిక్ మీటర్ల కు గానూ, ఇప్పటికి 58 వేల క్యూబిక్ మీటర్ల మక్ తొలగించాం అని, అదేవిధంగా టన్నెల్––1 లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న 1. 20 లక్షల క్యూబిక్ మీటర్ల మక్ తొలగింపు పనులలో ఇప్పటికి 40 వేల క్యూబిక్ మీటర్లు తొలగించాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలలో టన్నెల్––2లో 7 కి.మీ లైనింగ్ కి గానూ, 5.5 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం అని, మిగిలిన 1.5 కి.మీ లైనింగ్, జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతు న్నాయి స్పష్టం చేశారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో హైకోర్టు ఆదేశాలతో టన్నెల్––2 లో చిక్కుకు పోయిన టన్నెల్ బోరింగ్ మెషిన్ వెలికితీత పనులు చేపట్టి, మొత్తం 7 కంపారటట్మంట్ లలో ఇప్పటికి 3 కంపార్ట్ మెంట్లు బయటకు తీసుకొచ్చాం అని టన్నెల్ బోరింగ్ మెషిన్ లో క్లిష్టమైన హెడ్ ను అక్కికక్కడే టన్నెల్ లోనే పూడ్చిపెట్ట డానికి అవకాశాలు పరిశీలిస్తున్నాం అని పేర్కొన్నారు. ఫీడర్ కెనాల్ లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు, జనవరిలో ప్రారంభించి నేటికి 5 నెలల్లో పూర్తి చేశాం అని తెలిపిన మంత్రి నిమ్మల, నత్తనడకన సాగుతున్న 21 కి.మీ లైనింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. మొంధా తుఫాన్ కారణంగా ఫీడర్ కెనాల్ లో పడిన భారీ గండికి సిసి వాల్ నిర్మించి పూర్తి చేయబోతున్నాం అని అన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, వెలిగొండ ప్రాజెక్ట్ సీఈ రమేష్ బాబు, ఎస్.ఈ అబూతలేం, మరియు ఇతర ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు

# మొహరం వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలి

**హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**

**హోళగుంద, జూన్ 16, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల వ్యాప్తంగా మొహరం (పీర్ల) పండుగ వేడుకలను ప్రజలందరూ పరస్పర గౌరవంతో, మత సామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హోళగుంద పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ప్రతి గ్రామం నుండి పీర్ల పండుగ నిర్వహించే ముజావర్లు, గ్రామ పెద్దలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై పోలీస్ శాఖ తరఫున పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పండుగ కార్యక్రమాల్లో ఎలాంటి గొడవలు, వాగ్వాదాలు, కొట్లాటలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు కానీ, చర్యలు కానీ చేయరాదని హెచ్చరించారు.సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ద్వారా తప్పుడు వార్తలు, పుకార్లు, అభ్యంతరకర పోస్టులు లేదా సందేశాలను ప్రచారం చేయకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. పండుగ కార్యక్రమాల కోసం పచ్చని చెట్లను నరకడం,ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు ఎలాంటి ధ్వంసం కలిగించరాదని అన్నారు.డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎటువంటి అనుమతులు లేవనీ, అలాగే, మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి పండుగ కార్యక్రమాలలో పాల్గొనడం నిషిద్ధం అన్నారు. పండుగ సందర్భంగా అలయ్ ఆడేటప్పుడు ఆయుధాలు, కర్రలు, కత్తులు లేదా ఇతర ప్రమాదకర వస్తువులను పట్టుకోరాదని అన్నారు.రోడ్లపై ఎలాంటి అడ్డంకులు సృష్టించకూడదనీ,అత్యవసర వాహనాల (అంబులెన్స్, ఫైర్ ఇంజన్ మొదలైనవి) రాకపోకలకు పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు గ్రామ పెద్దలు, మత పెద్దలు, మరియు యువకులు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వారికి పూర్తి స్థాయిలో సహకరించాలనీ,పోలీస్ శాఖ జారీ చేసిన పై సూచనలను ఉల్లంఘించి, శాంతికి భంగం కలిగించే వారిపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకుం



టామని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల హెచ్చరించారు.

# పి. ఏ.సి.ఎస్ లను బలోపేతం చేయడమే కూటమి లక్ష్యం

- పి. ఏ.సి.ఎస్ లకు సొంత భవనాలు ఉండాలి
- పి. ఏ.సి.ఎస్ ఆస్తి రైతులది ,కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే
- రూ.1.56 కోట్లతో పి. ఎ.సి.ఎస్ నిర్మాణానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ శంకుస్థాపన







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రైతులు , ప్రజల భాగస్వామ్యంతో నడిచే సంస్థ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (లపి. ఏ.సి.ఎస్) అని , అటువంటి సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని రాష్ట్ర పి.యూ.సి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం జోగిన్నపేట సమీపంలో పి. ఏ.సి.ఎస్ కు చెందిన స్థలంలో రూ.1.56 కోట్ల పి. ఏ.సి.ఎస్ నిధులతో నిర్మించనున్న పి. ఏ.సి.ఎస్ శాశ్వత భవనం ,గోడౌన్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. పి. ఏ.సి.ఎస్ లను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పి. ఏ.సి.ఎస్ లకు సొంత భవనాలు ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమని ,రైతులు ,ప్రజలు ఆస్తి అయిన ఈ స్థలంలో గత వైసిపి ప్రభుత్వంలో కొంత స్థలం ఆక్రమణకు గురైందని తిరిగి ప్రజలే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోగలిగారని పేర్కొన్నారు. 6 నెలలో భవనం నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పి. ఏ.సి.ఎస్ ఆదాయ వనరులను కల్పించడంలో అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. పి. ఏ.సి.ఎస్ ఆదాయం పెరిగితే రైతుల సంపద పెరిగినట్టేనని తెలిపారు. పి. ఏ.సి.ఎస్ ద్వారా మరింత సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి బ్యాంకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మెన్ సివ్వాల సూర్యనారాయణ , డి.సి.సి.బి సి.ఈ. ఓ సత్యన్నారాయణ , డి.సి. ఏ. ఓ చంటిబాబు , ఎస్.డి.ఎల్.సి.ఓ పి జానకి రామ్ , సొసైటీ ఆడిటర్స్ శ్రీనివాస్ ,కిరణ్ ,డి.సి.సి.బి మేనేజర్ సౌజన్య , ఈసర్లు కృష్ణం నాయుడు , పొందూరు పి. ఏ.సి.ఎస్ సి.ఈఓ వై పాపినాయుడు , మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ , పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ , మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు ,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ దుంపల సత్యం ,మండల తెలుగు యువత అధ్యక్షులు కంబాపు శ్రీనివాస్ రావు , అనకాపల్లి శ్రీనివాస రావు,జాడ శ్రీనివాస రావు , గుర్రాల సుమంత్ , మేకా కిరణ్ చంద్ ,మాజీ ఎంపీటీసీ అనకాపల్లి వాణి , దండా రవి,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న , ఈ.వి రమణ మూర్తి వి ధనలక్ష్మీ , ఎస్ కామేశ్వర రావు , పి కళ్యాణ్ , ఏరామినాయుడు, కూటమి నాయకులు , కార్యకర్తలు,పి. ఏ.సి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనగ కాయల పంపిణీ చేసినల

# గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి

**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామంలో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన కాయలను గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2026 ఖరీఫ్ సీజన్‌కు రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఒక ఎకరా లేదా అంతకంటే ఎక్కువ భూమి కలిగిన రైతు లకు 30 కిలోల బరువు గల మూడు బస్తాల వరకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో బస్తా మార్కెట్ విలువ రూ.3,060 కాగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.1,224 సబ్సిడీ అందించి రైతులు కేవలం రూ.1,836 మాత్రమే చెల్లించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. మూడు బస్తాల మొత్తం విలువ రూ.9,180 కాగా, అందులో ప్రభుత్వం రూ.3,672 సబ్సిడీ భరించి రైతులకు కేవలం రూ.5,508కే అందిస్తున్నట్లు వివరించారు. రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకుని, ఓటీపీ ద్వారా ప్రక్రియను పూర్తి చేసి అధికారులకు అందజేస్తే అవసరమైన విత్తనాలను ప్రభుత్వం ద్వారా తెప్పించి తక్కువ ధరలకు అందిస్తారని చెప్పారు. గుంతకల్లు నియోజకవర్గంలోని రైతులందరూ ఈ సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని గుమ్మనూరు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాలొ ్గన్నారు.



# మృతురాలి కుటుంబానికి పిన్నింటి పరామర్శ

**– ఆర్థిక సహాయం అందజేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** రణస్థలం మండలం బండిపాలెం గ్రామంలో ఎండ బంగారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొంత ఆర్థిక సహాయం అందజేసి ,ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గొర్లే హరి ,కరిమజ్జి గౌరీనాయుడు , గొర్లే గోవింద , గొర్లే రమణ , పచ్చిపాల పెంటయ్య , గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మాసంపల్లిలో చిన్నబ్బాయికి ముదునూరి పరామర్శ,రూ.10 వేలు ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా జూన్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం గౌరంపేట పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామం మాసంపల్లిలో వైసీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు పర్యటించారు.ఇటీవల అనారోగ్యానికి గురైన గౌరంపేట ఎంపీటీసీ నందా చిన్నబ్బాయి నివాసానికి వెళ్లిన ఆయన,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరంపేట మాజీ సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు,బౌరువాక మాజీ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ, జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య, నానిపల్లి వెంకన్నతో పాటు మాసంపల్లి వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక రక్తపు చుక్క... ఒక ప్రాణానికి ఆశాకిరణం



**హిందూపురం : ప్రజా జ్యోతి న్యూస్: జూన్ 16:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:జీవితం కోసం పోరాడుతున్న ఓ మహిళకు ఓ యువకుడు అందించిన రక్తం కొత్త ఆశలను నింపింది హిందూపూర్‌కు చెందిన శ్రీదేవి అత్యవసర శస్త్రచికిత్స కోసం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకుం రక్తం అత్యవసరంగా అవసరమని వైద్యులు సోమవారం తెలిపారు ఈ విషయం తెలుసుకున్న అల్–ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హుజీఫా క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి చేరుకుని స్వచ్ఛందం గా రక్తదానం చేశారు తన అమూల్యమైన రక్తాన్ని అందించి ఓ ప్రాణాన్ని కాపాడే ప్రయ త్నంలో భాగస్వామిగా నిలిచారు.ఇప్పటికే ఐదుసార్లు రక్తదానం చేసిన హుజీఫా మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం అపరిచితుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం నిజమైన సేవాభావానికి నిదర్శనమని ట్రస్ట్ సభ్యులు కొనియాడారు ఈ సందర్భంగా అల్–ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అమన్ మాట్లాడుతూ రక్తదానం అనేది కేవలం దానం కాదు అది ఒక కుటుంబానికి ఆశ ఒక తల్లికి జీవితం ఒక మనిషికి మరో అవకాశం అని పేర్కొన్నారు.

# చౌడేశ్వరి దేవి పాదప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** మండలంలోని నాగసముద్రం గ్రామంలోని కొండపై వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో నిర్వహించి న పాదప్రతిష్ట మరియు దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించి, చౌడేశ్వరి దేవి అమ్మవారి పాదప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పూలమాలలు సమర్పించి భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇటువంటి దేవాలయాలు కేంద్రబిందు వులుగా నిలవాలని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో ఒకరి మృతి



**వేలేరుపాడు: 16 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న సమయంలో అదుపు తప్పి కరెంట్ స్తంభానికి ఢీకొని ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మండలంలో మంగళ వారం చోటు చేసుకుంది.ఎర్రబోరు గ్రామానికి చెందిన నిమ్మల రాంబాబు (35) ఉన్నత పాఠశాల సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా వేలేరుపాడు ప్రభుత్వ వైద్యశాల కు తరలించి ప్రథమ చికిత్స అందజేశారు.అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం జంగారెడ్డి గూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# జాతీయ స్థాయి జూడో పోటీల్లో సత్తా చాటిన సాయి హర్షితకు అభినందనలు







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** చండీగఢ్‌లో ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన కేడెట్ జాతీయ జూడో ఛాంపి యన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారిణి మి ఠాయి సాయి హర్షిత కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని రాష్ట్రానికి గర్వకారణంగా నిలి చింది. కాంస్య పతకం కోసం జరిగిన ఉత్కంఠభరితమైన బౌట్‌లో జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఈక్షిత పుషప్‌పై విజయం సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భం గా ఆంధ్రప్రదేశ్ జూడో సం ఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి . అనంతపురం జిల్లా జూడో సంఘం అధ్యక్షులు శ్రీధర్ , జిల్లా కార్యదర్శి సాకే గోవిందు , విక్టర్ రాజు .మరియు ఇతర కార్యవర్గ సభ్యులు సాయి హర్షితను ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయాలు సాధ్యమని నిరూపించిన సాయి హర్షితకు హృదయపూర్వక శు భాకాంక్షలు.

# గుండె పోటు తో ఉపాధి శ్రామికుడి మృతి



**వేలేరుపాడు:16 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** ఉపాధి పనిలో గుండె పోటుతో ఓ ఉపాధి శ్రామికుడు మృతి చెందిన సంఘటన వేలేరుపాడు మండలంలో మంగళ వారం చోటుచేసుకుంది.మండల పరిధిలోని జిన్నెల గూడెం గ్రామానికి చెందిన తురసం పెద్ద జోగయ్య (50) గ్రామ సమీపంలో ఉపాధి పనులు చేస్తుండగా ఒక్కసారిగా ఛాతీ నొప్పితో కుప్పకూలి పోయాడు.వెంటనే ఉపాధి సిబ్బంది,గ్రామస్తులు వేలేరుపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. జోగయ్య మృతి పట్ల జనసేన నాయకులు మేచినేని, సంజయ్,సిపిఐ నాయకులు బాడిశ, రాము సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని కోరారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన టిడిపి నాయకులు జివి సుబ్బారెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (ప్రజాజ్యోతి)** బద్వేల్ టిడిపి నాయకులు జివి సుబ్బారెడ్డి అమరావతిలో నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కలిసినప్పుడు ప్రస్తావించిన చెన్నంపల్లి స్కూల్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా లోకేష్ హామీ ఇచ్చారని జీవి సుబ్బారెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పండుగను చేసుకుంటున్న తరుణంలో బద్వేల్ నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారన్న విషయాన్ని లోకేష్ దగ్గర ప్రస్తావించారు. సమస్యలు ఏమున్నా జోనల్ ఇన్చార్జి తో మాట్లాడాలని త్వరలోనే ఒక మంచి నిర్ణయాన్ని అధిష్టానం ప్రకటిస్తుందని ఈ సందర్భంగా లోకేష్ తనతో అన్నట్లు జీవి సుబ్బారెడ్డి తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే విధంగా బద్వేల్ లో అందరూ కష్టపడి పనిచేయాలని లోకేష్ సూచించినట్లు జీవి సుబ్బారెడ్డి తెలిపారు.

# విఆర్వో శంకర్ పై చర్యలేవి

- ప్రభుత్వ భూములను మార్చిన ప్రభుత్వం పట్టించుకోదా
- విచారణ అధికారిని నియమించి 15 రోజులు గడుస్తున్నా పరిష్కారం కానీ సమస్య
- ఆందోళన వ్యక్తం చేస్తున్న పిర్యాదురారులు
- తక్షణమే చర్యలు చేపట్టాలంటూ డిమాండ్
- లేనియెడల కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతాం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామ విఆర్వో గా ఉంటూ రాపాక 2 అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విఆర్వో శంకర్ పై చర్యలు తీసుకోవాలని గతంలో రాపాక , తండ్యాం , కృష్ణాపురం గ్రామస్తులు పిర్యాదులు చేశారు. ప్రతీ చిన్న విషయాలకు లంచాలు తీసుకుంటున్నారని , ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని , బినామీ పేర్లతో భూములను కొనుగోలు చేసి డీ పట్టా పొందడం , ప్రభుత్వ భూములను తారుమారు చేయడం వంటి పలు ఆరోపణలు చేస్తూ కలెక్టర్ కు పిర్యాదు చేశారు. దీంతో విఆర్వో పై విచారణ చేపట్టాలని విచారణ అధికారిణి అధికారులు నియమించారు. విచారణ అధికారిణి నియమించి 15 రోజులు అయినప్పటికీ ఎటువంటి శాఖాపరమైన చర్యలు లేవని బొట్లపేట గ్రామానికి చెందిన గుర్రాల సుమంత్ , గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన రెవెన్యూ వ్యవస్థ లోనే ఇటువంటి కొంతమంది అధికారులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. గ్రామస్తులు , రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరిగితే విఆర్వో శంకర్ లంచాలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ లో ఎటువంటి పురోగతి లేకపోవడం తో అధికారుల నిర్లక్ష్యాన్ని కనబరుస్తుందని ,ఆధారాలతో సహా పిర్యాదు చేసిన మౌనం వహిస్తే ఎలా అని వాపోయారు. ఆరోపణలు నిరాధారం అయితే స్పష్టత ఇవ్వాలి , ఆరోపణలు నిజం అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అంతే కానీ చోద్యం వహిస్తే ఎలా అని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని విఆర్వో పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టరేట్ ముందు ధర్నా చేపడతామని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం అభివృద్ధి పతకాలు విజయవంతం అమలు చేస్తుంది

**ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు**



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్ల కూటమి (ఎన్‌డీఏ) ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు కేంద్రంలో 12 సంవత్సరాల ఎన్‌డీఏ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించేందుకు ముమ్మిడివరం డీఎల్‌ఎఫ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశంలో సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పక్షాలు పరస్పర సఖ్యతతో ముందుకు సాగుతూ, కూటమి ధర్మాన్ని పాటిస్తూ అన్ని అంశాల్లో సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పదవుల పంపిణీ నుండి అభివృద్ధి కార్యక్రమాల అమలు వరకు అన్ని పార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల సేవలో పథకాలు, స్త్రీ శక్తి కార్యక్రమాలు, సీఎంఆర్‌ఎఫ్ సహాయం, మత్స్యకారుల సంక్షేమం, తల్లికి వందనం, పీఎం సూర్య ఘర్ -- బిజిలీ యోజన, డ్వాక్రా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, ఐటీ రంగంలో కొత్త ఉపాధి అవకాశాల సృష్టికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ రహదారులు మరియు మౌలిక సదుపాయాల విస్తరణకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీ సుంకర పావని , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి , మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద , కూటమి సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# ఏపీఎంఎస్ఆర్‌బీ నియామకాలకు అప్లికేషన్ ఫీజు రద్దు చేసి ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలి

**-- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**






**మదనపల్లె జూన్ 16 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏపీ ఎం ఎస్ ఆర్ బి) ద్వారా విడుదల చేసిన నియామకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులపై ప్రభుత్వం భారీ అప్లికేషన్ ఫీజుల భారం మోపడం అన్యాయమని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్, మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు ఓసీ అభ్యర్థుల నుంచి రూ.1200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల నుంచి రూ.900 ఫీజు వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అదనపు ఆర్థిక భారంగా మారిం దన్నారు.రాష్ట్రంలో వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు దరఖాస్తు ప్రక్రియను కూడా సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులపై ఫీజుల భారం మోపడం సరైన విధానం కాదన్నారు.అందువల్ల ఏపీఎంఎస్ఆర్‌బీ నియామకాలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల యువత ఉద్యోగ అవకాశాలకు దూరం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత ప్రయో జనా లను దృష్టిలో పెట్టుకుని అప్లికేషన్ ఫీజుల నిర్ణయాన్ని ప్రభు త్వం పునఃసమీక్షించి వెం టనే రద్దు చేయాలని కోరారు

# నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించిన - ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు, జూన్ 16 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ నిధుల ద్వారా రూ.6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే, అత్యంత తక్కువ సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన టీడీపీ నాయకులు రాంబాబు ప్రత్యే కంగా అభినం దించారు. ప్రజా అవసరాలను గుర్తిం చి వేగవంతంగా స్పంది స్తూ అభి వృద్ధి కార్యక్రమాలను అమ లు చేయడం అభినం దనీ య మని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాం క్షించా రు. ప్రజలకు అవసం మైన మౌలిక సదుపాయాల కల్పన లో ప్రభుత్వం కట్టుబడి ఉంద ని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బా రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం మరియు వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెంగాల్ టైగర్ చిక్కేనా.. రెస్క్యూ బృందాలకు సవాల్‌గా మారిన ఆపరేషన్!





**90 అవకాశాలు వచ్చినా బంధించలేకపోయిన అటవీ శాఖ**

**రేడియో కాలర్ బ్యాటరీకి మరో రెండు నెలలే గడువు.. అధికారుల్లో ఆందోళన**

**దేవీపట్నం, జూన్ 16 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంత ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న బెంగాల్ టైగర్ అటవీ శాఖ అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. అధునాతన డ్రోన్లు, రేడియో కాలర్ సిగ్నల్స్ సహాయంతో పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నప్పటికీ, దానిని బంధించడంలో మాత్రం అధికారులు ఇప్పటికీ విజయవంతం కాలేకపోతున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం, పులి ఎదురుదాడి చేస్తుందనే భయం కారణంగా ఆపరేషన్‌లో జాప్యం చోటుచేసుకుంటోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**కరిగిపోతున్న రేడియో కాలర్ బ్యాటరీ.. పెరుగుతున్న టెన్షన్**

గతంలో కూర్మపురం వద్ద పట్టుబడిన పులిని విశాఖ జూకు తరలించే ముందు దాని మెడకు రేడియో కాలర్ అమర్చారు. సాధారణ పరిస్థితుల్లో వారానికి ఒకసారి మాత్రమే సిగ్నల్ వినియోగిస్తే బ్యాటరీ మూడున్నరేళ్ల వరకు పనిచేస్తుంది. అయితే ప్రస్తుతం పులి జనావాసాల సమీపంలో సంచరిస్తుండటంతో ప్రతి రెండు గంటలకు ఒకసారి సిగ్నల్ ట్రాక్ చేస్తున్నారు. దీంతో బ్యాటరీ వేగంగా ఖర్చవుతుండగా, మరో రెండు నెలల్లో కాలర్ పనిచేయడం నిలిచిపోయే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ నెల 3న గంగంపాలెం ప్రాంతంలో పులి కనిపించిన అనంతరం 24 గంటలపాటు రేడియో కాలర్ పనిచేయకపోవడంతో అధికారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పులి కదలికలను గుర్తించలేక గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

**24 మంది నిపుణులు.. కానీ మత్తు తుపాకీ ప్రయోగించేవారు నలుగురే!**

పులిని సురక్షితంగా బంధించేందుకు తిరుపతి, విశాఖ జూలు, శ్రీశైలం టైగర్ రిజర్వ్, బెంగళూరు, రాజమండ్రి రాపిడ్ రెస్క్యూ బృందాల నుంచి మొత్తం 24 మంది నిపుణులను రంగంలోకి దింపారు. అయితే వారిలో మత్తు ఇంజక్షన్ ప్రయోగించే అర్హత కలిగిన షూటర్లు కేవలం నలుగురే ఉండటం ఆపరేషన్‌కు ప్రధాన అడ్డంకిగా మారిందని సమాచారం.

**90 సార్లు అవకాశం వచ్చినా వెనక్కి తగ్గిన బృందాలు**

తూర్పు గోదావరి, పోలవరం, ఏజెన్సీ పరిసర ప్రాంతాల్లో సుమారు 80 నుంచి 90 సార్లు పులిని బంధించే అవకాశాలు వచ్చినప్పటికీ, మత్తు ఇంజక్షన్ ఇచ్చే సమయంలో పులి ఎదురుదాడి చేస్తుందనే భయంతో రెస్క్యూ బృందాలు వెనకడుగు వేసినట్లు తెలుస్తోంది. ఒక బృందానికి మరో బృందానికి మధ్య సరైన సమన్వయం లేకపోవడం కూడా ఆపరేషన్ విజయానికి అడ్డంకిగా మారిందని అటవీ శాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**120 మంది సిబ్బందితో ముమ్మర నిఘా**

ప్రస్తుతం రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల్లో జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, ఆరు మంది రేంజ్ ఆఫీసర్లు, 40 మంది సెక్షన్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బందితో కలిపి సుమారు 120 మంది అటవీ సిబ్బంది పహారా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా సీతారాం ముంపు గ్రామం పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పులిని బోనులో బంధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**ప్రజల్లో ఉత్కంఠ**

పులి సంచారం కొనసాగుతుండటంతో ముంపు గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు రేడియో కాలర్ బ్యాటరీ గడువు ముగిసేలోపు పులిని బంధించగలరా లేదా అన్న ప్రశ్న ఇప్పుడు అటవీ శాఖ ముందున్న అతిపెద్ద సవాల్‌గా మారింది.

## ఆ సచివాలయంలో ఉద్యోగుల కొరత

**ప్రభుత్వ సేవలందక ప్రజల అవస్థలు**

**సెలువులల్లో డిజిటల్ అసిస్టెంట్, ఇంచార్జి పాలనతో పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహణ పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

**దువ్వూరు,జూన్16( ప్రజా జ్యోతి)** దువ్వూరు సచివాలయం -1 ఉద్యోగుల కొరత వేధిస్తోంది. చిన్న పని కోసం కూడా ప్రజలు రోజుల తరబడి సచివాలయం చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. పనులు జరగకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.దువ్వూరు మండల కేంద్రంలోని సచివాలయం -1 లో గ్రామ సచివాలయంలో అసలు సేవలు ప్రజలకు అందుతున్నాయా? లేదా ? అనే సందేహం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,కుల ధ్రువీ కరణ పత్రాలు, రేషన కార్డులో మార్పులు, చేర్పులు తదితర వాటికోసం నిత్యం ప్రజలు సచివాలయానికి వెళుతుంటారు. ఈ సేవలన్నీ డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పొందాల్సి ఉంటుంది.సచివాలయానికి సిబ్బంది లేక తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది. సచివాలయంలో సిబ్బంది లేక, ప్రజలకు సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉంటే గత కొన్ని రోజులుగా సచివాలయంలోని ప్రింటర్,ఇన్వర్టర్ పనిచేయకపోవడం, దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టరా ? ప్రజలకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోరా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీనిపై ఉన్నతాధికారులు దృష్టి




సారించి, సిబ్బంది కొరతకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బద్వేల్‌లో ఘనంగా టిడిపి రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు









**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జూన్ 16 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణ మండపంలో విజయోత్సవ సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, టీడీపీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ హాజంయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన, పారదర్శకత, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళా సాధికారత, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించామని, వాటి అమలును నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రజల సహకారంతోనే లక్ష్యాలను చేరుకోగలమని, అందరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, బి.కోడూరు మండలం టీడీపీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి కేవీ రమణ,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వేణుగోపాల్, సీమాంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, బద్వేలు నియోజకవర్గం నాయకులు చెరుకూరి రవికుమార్,పామూరి బాలిరెడ్డి,కర్నాటి వెంకట రెడ్డి, బాదిరెడ్డి వీరారెడ్డి,ఇమామ్ హుస్సేన్, కొంకుల రాంబాబు, మాచుపల్లి లక్ష్మి దేవి, చెరుకూరి చెంద్రాయుడు, ఓ. రమణారెడ్డి, జనసేన నాయకులు ఈశ్వర్ రెడ్డి, సింగం శెట్టి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ సర్వే..

**సర్వే నిర్వహిస్తున్న బి ఎల్ ఓ.......**



**చాగలమర్రి , జూన్ 16 (ప్రజాజ్యోతి న్యూస్) ;** చాగల మర్రిలోని పెద్ద మకానం వీధిలో మంగళవారం ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను సంబం ధిత బి ఎల్ ఓ, వీఆర్వో ఇమామ్ హుస్సేన్ నిర్వహించారు. ఇంటింటా ఎన్యుమరేషన్, అభ్యంతర దరఖాస్తుల పరిశీలన చేశారు. సర్వేలో గ్రామంలో లేని వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించడం జరిగింది. ఇందులో నకిలీ ఓట్లను కూడా గుర్తించేందుకు వీలవుతుందని తెలియజేశారు. ఓటు హక్కు లేని ప్రతి పౌరుడు కూడా ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## ఆ సచివాలయంలో ఉద్యోగుల కొరత

**ప్రభుత్వ సేవలందక ప్రజల అవస్థలు**

**సెలువులల్లో డిజిటల్ అసిస్టెంట్, ఇంచార్జి పాలనతో పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహణ పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

**దువ్వూరు,జూన్16(ప్రజాజ్యోతి)** దువ్వూరు సచివాలయం -1 ఉద్యోగుల కొరత వేధిస్తోంది. చిన్న పని కోసం కూడా ప్రజలు రోజుల తరబడి సచివాలయం చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. పనులు జరగకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.దువ్వూరు మండల కేంద్రంలోని సచివాలయం -1 లో గ్రామ సచివాలయంలో అసలు సేవలు ప్రజలకు అందుతున్నాయా? లేదా అనే సందేహం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,కుల ధ్రువీ కరణ పత్రాలు, రేషన కార్డులో మార్పులు, చేర్పులు తదితర వాటికోసం నిత్యం ప్రజలు సచివాలయానికి వెళుతుంటారు. ఈ సేవలన్నీ డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పొందాల్సి ఉంటుంది.సచివాలయానికి సిబ్బంది లేక తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది. సచివాలయంలో సిబ్బంది లేక, ప్రజలకు సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉంటే గత కొన్ని రోజులుగా సచివాలయంలోని ప్రింటర్,ఇన్వర్టర్ పనిచేయకపోవడం, దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టరా ? ప్రజలకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోరా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, సిబ్బంది కొరతకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## పాత్రికేయులు కొండేపూడి మృతి



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, విశాలాంధ్ర స్టాప్ రిపోర్టర్ కొండేపూడి సత్యనారాయణ(ఆంధ్రభూమి సత్యనారాయణ) ఈరోజు ఉదయం ముమ్మిడివరంలోని ఆయన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. దాదాపు 40 సంవత్సరాలు పత్రికా రంగంలో పనిచేశారు. బిజిపి పాత్రికేయుల సమావేశం ఉందని నిన్న కూడా ఆయన ప్రెస్ గ్రూపులో మెసెజ్ పెట్టారు. గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ పని చేస్తూనే వున్నారు. గతంలో ఆయన కు హార్ట్ స్ట్రోక్ వచ్చింది. రికవరీ అయ్యారు. షుగర్ వ్యాధి ఇబ్బంది పెట్టింది. ఇటీవల మరోసారి స్ట్రోక్ వచ్చింది. అది ఆయన గమనించలేదు. వారం రోజుల కిందట కిమ్స్ లో చేరారు. అప్పుడు డాక్టర్స్ గుర్తించారు. అప్పటికే పల్స్ రేట్ 30 కి వచ్చింది. కష్టం అని కిమ్స్ యాజమాన్యం చెప్పారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఆయన ఇంటివద్ద కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె వున్నారు. జర్నలిస్ట్ యూనియన్ లో కూడా కీలక పాత్ర పోషించిన సత్యనారాయణ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యునిగా వున్నారు.

## కూటమి ప్రభ్యుత్వం ఎర్పాటై రెండేళ్లు సందర్బంగా



**నంద్యాల:జూన్=16 ప్రజాజ్యోతి** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నంద్యాల జిల్లాలో (నంద్యాల పార్లమెంట్) ఎన్డీఏ కూటమి ఆధ్వర్యం లో "సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ సభ" ను 17/06/2026 బుధవారం ఉదయం 10:30 గంటలకు నంద్యాల మార్కెట్ యార్డ్ నందు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా కోరుచున్నాను సమావేశానికి విచ్చేస్తున్న జనసేన నాయకులు అందరూ పార్టీ కండువా ధరించి కార్యక్రమానికి హాజరు కావలసిందిగా తెలియజేస్తున్నాను.

## 12 ఏళ్లలో ఎమ్మెల్యే చేయలేనిది..
## బీజేపీ కృషితో 4 కోట్ల స్కూల్ నిర్మాణం!

**మదీనాగూడా ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణానికి భూమిపూజ**

**విర్టూసా ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధులతో ఆధునిక భవనం**

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్ పాల్గొనడం**

**శేరిలింగంపల్లి:** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల పునర్నిర్మాణానికి మంగళవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. విర్టూసా (ఎతితీబిబీబజీ) ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, కంపెనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులను వినియోగించేందుకు ముందుకు వచ్చిన విర్టూసా ఫౌండేషన్‌ను అభినందించారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు కార్పొరేట్ సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. “12 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే చేయలేని పనిని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో బీజేపీ నాయకుల కృషితో సాధించగలిగాం. బీజేపీ మాటలతో కాదు.. చేతలతో చేసి చూపించే పార్టీ. మదీనాగూడా పాఠశాల పునర్నిర్మాణం ఇందుకు నిదర్శనం” అని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరిన్ని సంస్థలు సి.ఎస్.ఆర్ నిధులతో ముందుకు రావాలని ఆయన కోరారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు మదీనాగూడా పాఠశాలలో 10వ తరగతి వరకు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. దీనిపై స్పందించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయిని మహేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు కృష్ణ ఎద్దుల, వాసు, ఇందార్, పూజా, సుబ్బారావు, సురేష్ బాబు, అరుణ, కేవీ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జితేందర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, విజయేందర్, పద్మ, వినయ, బిందు, శ్రీనివాస్ యాదవ్, మనోజ్, ప్రసాద్ రెడ్డి, శ్రీశైలం కురుమ, పార్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్..
### వ్యవసాయ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!

**హైదరాబాద్ :** తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సాంకేతికత వినియోగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో బోనస్ అందించే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించడంతో పాటు రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి వివరాలను సేకరించాలని, ధాన్యం దిగుబడులపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో అమలు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వ్యవసాయ సేవల్లో ఉపయోగించాలని చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించి, విత్తనాల సరఫరా నుంచి ధాన్యం కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆయిల్‌ఫెడ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేయాలని, యాప్ ద్వారా బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్లకు యూరియా పంపిణీ బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వానికి నిరంతరం లేఖలు రాయాలని, రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. ఈ అంశంపై అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని కూడా సూచించారు.

## మహిళా లెక్చరర్‌కు అసభ్యకర మెసేజ్‌లు..
### సీన్‌కట్‌చేస్తే.. కాంట్రాక్టర్ కుమారుడికి ఊహించని షాక్..

**మెదక్ :** మెదక్ జిల్లా కౌడిపల్లిలోని దారుణం వెలుగు చూసింది. స్థానికంగా గిరిజన గురుకుల కాలేజీలో విధులు నిర్వహిస్తున్న లెక్చరర్‌పై కన్నేసిన క్యాటరింగ్ కాంట్రాక్టర్ కుమారుడు.. ఆమెను వేధింపులకు గురి చేయడంతో పాటు దాడికి కూడా పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మెదక్ జిల్లా కౌడిపల్లిలోని గిరిజన గురుకుల కాలేజీలో దారుణం చోటు చేసుకుంది. విద్యాబుద్ధులు నేర్పే మహిళా లెక్చరర్‌కే రక్షణ కరువైంది. గత ఆరు నెలలుగా ఓ కిరాతకుడు ఆమెను మానసికంగా వేధిస్తూ, చివరకు కాలేజీలోనే ఆమెపై భౌతిక దాడికి తెగబడ్డాడు. క్యాటరింగ్ కాంట్రాక్టర్ కుమారుడి ఆగడాలపై బాధితురాలు కౌడిపల్లి పోలీసులను ఆశ్రయించింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.మెదక్ జిల్లా కౌడిపల్లి (మం) కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా కళాశాలలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న తన తండ్రి అండాతో రమేష్ అనే యువకుడు రెచ్చిపోయాడు. ఆ కాలేజ్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా లెక్చరర్‌పై కన్నేసిన రమేష్.. ఎలాగోలా ఆమె ఫోన్ నెంబర్ సంపాదించి, నిరంతరం డబుల్ మీనింగ్ వచ్చేలా అసభ్యకరమైన మెసేజ్‌లు చేయడం స్టార్ట్ చేశాడు. దాదాపు గత 6 నెలలుగా ఇలానే ఆమెను తీవ్ర వేధింపులకు గురిచేశాడు.రమేష్ ప్రవర్తన పై పలు మార్లు హెచ్చరించినప్పటికీ అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. పైగా అతని వేధింపులు రోజురోజుకూ మితిమీరిపోయాయి..ఈ క్రమంలోనే ఈ నెల 12వ తేదీన రమేష్ ఏకంగా గురుకుల కాలేజీ ప్రాంగణంలోకి చొరబడి.. ఒంటరిగా ఉన్న లెక్చరర్‌ను భయభ్రాంతులకు గురిచేశాడు. అంతటితో ఆగకుండా అందరి ముందే ఆమె చెంప పై బలంగా కొట్టి దౌర్జన్యానికి దిగాడు.. కాలేజీలోనే లెక్చరర్ పై దాడి జరగడంతో గురుకులంలో తీవ్ర కలకలం రేగింది.ఇక రమేష్ వేధింపులు, దాడి పై తీవ్రగ్భ్రాంతికి గురైన బాధిత మహిళా లెక్చరర్.. చివరకు కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. లెక్చరర్ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు నిందితుడు రమేష్‌పై కేసు నమోదు చేశారు. మహిళా లెక్చరర్‌కు రక్షణ కల్పించడంతో పాటు, నిందితుడిని కఠినంగా శిక్షించాలని తోటి ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఈనెల 21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి:

**కరీంనగర్ :** కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రత నడుమ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య, ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని..ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని,నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను, పరీక్ష కేంద్రం వద్ద మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందే అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు.

## బద్వేల్‌లో ఘనంగా టిడిపి రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు






**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జూన్ 16 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణ మండపంలో విజయోత్సవ సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరి ప్రసాద్, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, టీడీపీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు.డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన, పారదర్శకత, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మహిళా సాధికారత, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు.మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించామని, వాటి అమలును నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు.ప్రజల సహకారంతోనే లక్ష్యాలను చేరుకోగలమని, అందరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, బి.కోడూరు మండలం టీడీపీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి కేవీ రమణ,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వేణుగోపాల్, సీమాంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, బద్వేలు నియోజకవర్గం నాయకులు చెరుకూరి రవికుమార్,పామూరి బాలిరెడ్డి,కర్నాటి వెంకట రెడ్డి, బాదిరెడ్డి వీరారెడ్డి,ఇమామ్ హుస్సేన్, కొంకుల రాంబాబు, మాచుపల్లి లక్ష్మి దేవి, చెరుకూరి చెంద్రాయుడు, ఓ. రమణారెడ్డి, జనసేన నాయకులు ఈశ్వర్ రెడ్డి, సింగం శెట్టి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఇంటింటికీ ఓటరు ఫారాల పంపిణీ

**-- ఓటరు వివరాల సవరణకు ప్రత్యేక చర్యలు**

**ప్రతి ఇంటికి చేరిన బి ఎల్ ఓలు-- పారాల పంపిణీ వేగవంతం**





**కూనవరం జూన్ 16 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పిలుపు మేరకు బూత్ నంబర్-324 పరిధిలో డోర్ టు డోర్ ఓటరు ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ధర్మేంద్ర, బీఎల్ఓ, బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ) మోసం రాము, బూత్ ఇన్‌చార్జ్ ఎచ్చు రాము, మునగల కృష్ణ, కూనవరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు ఫారాలను పంపిణీ చేశారు.అధికారులు ప్రజలకు సూచిస్తూ, ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫారాన్ని స్వీకరించి కొత్త కలర్ పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు ఆధార్ కార్డు, వైట్ రేషన్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్ ప్రతులను జత చేయాలని కోరారు. ఓటరు గుర్తింపు కార్డులో పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఉన్న లోపాలను ఈ ప్రక్రియ ద్వారా సత్వరమే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.కూనవరం మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ బీఎల్‌ఓలు, బీఎల్‌ఏల ద్వారా ఫారాలను పొందించి పూర్తి వివరాలతో సమర్పించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

## అమెరికా విమాన ప్రమాదంలో కౌతాళం వాసి దుర్మరణం

**:-మృతుడు రాజా నగర్ క్యాంప్ నివాసి**

**:-సుబ్రమణ్యం రాజు కుమారుడు దాట్ల సాయి కార్తీక్ వర్మ**

**ఈ ప్రమాదంలో మొత్తం 12 మంది మృతి..**




**కౌతాళం,జూన్ 16 ప్రజా జ్యోతి** అమెరికాలో జరిగిన ఒక ఘోర విమాన ప్రమాదంలో కర్నూలు జిల్లా మండల కేంద్రమైన కౌతాళం సమీపంలోని రాజనగర్ క్యాంపుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు సుబ్రమణ్యం రాజు కుమారుడు దాట్ల సాయి కార్తీక్ వర్మ మృత్యువాత పడ్డారు.ఆదివారం జరిగిన ఈ ప్రమాద విషయం సోమవారం తెలుసుకున్న సుబ్రమణ్యం రాజు సోమవారం అర్ధరాత్రికి హుటాహుటిన భీమవరం చేరుకున్నట్లు ఆయన ఫోన్లో మంగళవారం వివరించారు. సుబ్రమణ్యం రాజు కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.కాగ గత 2023లో కుంబలనూరు క్యాంపుకు చెందిన సూరిబాబు మనవరాలు జాహ్నవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దాట్ల సాయి కార్తీక్ వర్మ ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా,భీమవరం ప్రాంతానికి చెందినవారు. ఉన్నత చదువుల కోసం కొన్ని సంవత్సరాల క్రితమే ఆయన అమెరికాకు వెళ్లారు.అక్కడ ఎంతో కష్టపడి చదివి ఇటీవలే తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక ‘యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీ’ నుండి కార్తీక్ వర్మ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.చదువు పూర్తయిన తర్వాత మంచి కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించి,ప్రస్తుతం కాన్సాస్ రాష్ట్రంలో నివసిస్తున్నారు. వీకెండ్ ఆదివారం సరదాగా గడపడానికి లేదా స్కైడైవింగ్ సాహస క్రీడలో పాల్గొనడానికి వెళ్లిన సమయంలో ఈ దారుణం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. కెరీర్‌లో ఇప్పుడిప్పుడే ఎదుగుతూ తల్లిదండ్రులకు అండగా ఉంటాడనుకున్న కొడుకు ఇలా విగతజీవిగా మారడంతో భీమవరంలోని ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిన విమానం అధికారులు, అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం పసిఫిక్ ఏరోస్పేస్ పీ750 రకానికి చెందిన ఒక స్కైడైవింగ్ విమానం మిస్సోరీలోని బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ నుండి టేకాఫ్ అయ్యింది. అయితే గాల్లోకి లేచిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం లేదా మరేదైనా కారణం చేత విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ విమానంలో పైలట్‌తో పాటు 11 మంది స్కైడైవర్లు ప్రయాణిస్తున్నారు. ప్రమాదం యొక్క తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో విమానంలో ఉన్న 12 మంది అక్కడికక్కడే మరణించినట్లు మిస్సోరీ స్టేట్ హైవే పట్రోల్ స్థానిక అత్యవసర నిర్వహణ అధికారులు అధికారికంగా ధృవీకరించారు. దర్యాప్తు ప్రారంభించిన అంతర్జాతీయ సంస్థలు ఈ ఘోర ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ , నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ సంయుక్తంగా రంగంలోకి దిగి దర్యాప్తును ప్రారంభించాయి. “విమానం రన్‌వే వీడిన కొద్ది నిమిషాలకే కంట్రోల్ రూమ్‌తో సంబంధాలు తెగిపోయాయి. సాంకేతిక లోపమా వాతావరణ పరిస్థితులా లేక పైలట్ తప్పిదమా అనే కోణాల్లో పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నాం” అని విచారణ అధికారులు తెలిపారు.బ్లాక్ బాక్స్ ,విమాన శకలాలను సేకరించి ల్యాబ్‌కు తరలించారు.తెలుగు సంఘాల దిగ్భ్రాంతి సోషల్ మీడియాలో నివాళులు కార్తీక్ వర్మ అకాల మరణ వార్త వినగానే అమెరికాలోని తెలుగు సంఘాలు తానా,నాటా,స్థానిక ప్రవాస భారతీయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కార్తీక్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారతదేశానికి, ముఖ్యంగా ఆయన స్వగ్రామమైన భీమవరానికి పంపించడానికి అవసరమైన ఏర్పాట్లను, రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులను తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు ముమ్మరం చేశారు.ఫేస్‌బుక్,లింక్డ్ఇన్, ఎక్స్ వేదికగా కార్తీక్ వర్మ స్నేహితులు ఆయనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ సంతాపం తెలుపుతున్నారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఒక యువ టెక్కీ జీవితం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాద ఛాయలను మిగిల్చింది.

# డోన్ 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం, విజయోత్సవ సభ





**డోన్ (ప్రజా జ్యోతి న్యూస్) జూన్ 16** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ రెండేళ్ల పరిపాలన విజయోత్సవ సభ,ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం డోన్ పట్టణం నందు సాయి ఫంక్షన్ హాల్లో 2 ఏళ్ల నమ్మకం ,అభివృద్ధి, సంక్షేమం,విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డోన్ (ఎమ్మెల్యే) శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర బీసీ సంఘం నాయకుడుచైర్మన్ నాగేశ్వర యాదవ్, యువ నాయకుడుకోట్ల రాఘవేంద్ర రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డోన్ విద్యార్థిని లో నెంబర్ వన్ ర్యాంకుసాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే శాలువా పూలమాలతో సత్కరించడం జరిగినది, ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మౌలికసదుపాయాలు, తల్లికి వందనం, స్త్రీ శక్తి ,పింఛన్లు, అన్నా క్యాంటీన్ ,ఉచిత కరెంటు, ఆటో డ్రైవర్లకు ఉపాధి,ఇంటింటికి సోలార్ రైతులకు పాస్ పుస్తకాలు, అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, మహిళా సాధికారత, యువత ఉపాధి వంటి రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.డోన్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశు ధ్య పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో విశేష పురోగతి సాధించామని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డోన్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి సహకరిస్తున్న ప్రజలకు ఇంకా సేవ చేయాలని ఉన్నదని చెప్పారు, చైర్మన్ నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ రేపు మున్సిపాలిటీ ఎలక్షన్లు కానీ, ఏ ఎలక్షన్స్ వచ్చిన ప్రజలు తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని తెలుగుదేశం పార్టీకి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు వైయస్సార్ పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడరుఅని,వైసిపి పార్టీకి 11 సీట్లు వచ్చిన ఇంకా బుద్ధి రాలేదని, ఇలాగే అబద్దాలు చెప్పుకుంటూ మాట్లాడితే వచ్చే ఎలక్షన్లో 11 సీట్లు కాదు కదా, అడ్రస్ లేకుండా పోతుందని తెలిపారు,పరిశ్రమలు, కర్నూల్లో డివిజన్ హైకోర్టు,ప్రభుత్వంలో ప్రతి అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనాయనపల్లె శ్రీను, డోన్ మండల కన్వీనర్ రాఘవేంద్ర గౌడ్,బేతంచర్ల ప్రసన్న లక్ష్మీదేవి, జనసేన నాయకుడు బ్రహ్మం, బిజెపి రమణ, కేశవయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రేణుక, పట్టణ సీఐ ఇంతాజు భాష,రూరల్ సీఐ రాకేష్ ,ఆర్డిఓ నరసింహులు, మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మార్వో రవికుమార్, ఎండిఓ వెంకటేశ్వర్లు, బేతంచర్ల ఎమ్మార్వో నాగమణి, మొదలగు అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంకు యు పీ ఎస్ బ్యాటరీలు అందజేత



**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం కు విడపనకల్లు మండలం, గాజుల మలాపు రం గ్రామ వాస్తవ్యులు బొజ్జన్న కంప్యూటర్లకు సంబంధించిన 1కె. వి నాలుగు యు.పి.ఎస్ బ్యాటరీలను ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలకు శేష వస్త్రం, ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

## మాఓటర్లు జాబితా ట్రాన్స్ఫర్ చేసీ కొత్తకాలనీలోకి మార్చండి!..

**జీడిగుప్ప ఎం.పి.టి.సి,వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి!..**



**వి.ఆర్.పురం,జూన్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి)**కొత్తగా ఓటర్ల జాబితా వెరిఫికేషన్ చేస్తున్న దృష్ట్యా,మాకొండరెడ్డి పోలవరం ప్రాజెక్టు,నిర్వాసిత గ్రామాలైన తమ్మిలేరు పంచాయతీ పోచావరం,తమ్మిలేరు,కొండేపూడి కొల్లూరు శ్రీరామగిరి గ్రామ పంచాయతీ చొక్కనపల్లె,గ్రామాల ఓటర్ల జాబితాను బుట్టాయగూడెం,మండలం రామన్నగూడెం,నిమ్మలగూడెం, ఆర్"అండ్"ఆర్ కొత్తకాలనీలకు ట్రాన్స్ఫర్ చేయాలని సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్,ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారులను, జీడిగుప్ప,ఎం.పి.టి.సి, వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, కోరారు. ఇక్కడ జనాభా 2000, మంది,కుటుంబాలు 562,ఓటర్లు 1100,ఈజాబితాను తక్షణం కొత్తకాలనీలకు బదిలీ చేయాలని ఆయన అధికారులను కోరారు. అదే విధంగా రేషన్ కూడా అక్కడ తీసుకునేలా మార్చియధావిధిగా బియ్యం నిత్యావసర సరుకులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## అమర్‌నాథ్ గౌడ్ హత్య రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చ

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ, రేపల్లెలో బీసీ (గౌడ) సామాజిక వర్గానికి చెందిన అమర్‌నాథ్ గౌడ్ హత్య రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చగా నిలిచిందన్నారు. ఒక యువతి పట్ల జరిగిన వేధింపులను ప్రశ్నించినందుకే అమర్‌నాథ్ గౌడ్‌ను సజీవదహనం చేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో మహిళలు, యువత, బీసీ వర్గాలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రశ్నించే గొంతులను అణచివేసే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. బాధిత కుటుంబానికి టీడీపీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచి అన్ని విధాలా సహాయం అందించారని తెలిపారు. అమర్‌నాథ్ గౌడ్ ధైర్యం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంత చేసిన ఇసుక దోపిడీ ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్యే, గతంలో ఇసుక ధరలు భారీగా ఉండేవని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు తక్కువ ధరలకు ఇసుక అందుబాటులోకి వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సందేహాలుంటే బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత మహిళలపై సోషల్ మీడియా గ్రూప్ ల్లో వివాదాస్పద వ్యాఖ్యలు తగునా???...

**దళిత సంక్షేమ సంఘం అండగా ఉంటుంది!...దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య!...**

**పరిస్కారం చేయాల్సిన నాయకులే సమస్య సృష్టిస్తే ఏలా????...**

**బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.వి.రావు!...**





**వి.ఆర్.పురం,జూన్16(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మా మాదిగపల్లెల్లో సమస్యవచ్చింది పరిస్కారం చేద్దామని వచ్చాం,ఆశించిన స్థాయి లో సహకారం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యామని,మనమాదిగ మహిళపై మనమే మీడియా గ్రూపుల్లో అసభ్యకరంగా మాట్లాడటం, ఎమ్మార్.పి.ఎస్, పోలిట్ బ్యురో సబ్యులకు న్యాయంగా ఉందాని? దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.వి.రావు, ప్రశ్నించారు.మంగళవారం వరరామచంద్రాపురం, మండలం లోని బి.సి,కాలనీలో అమ్మమాత దేవాలయ ప్రాంగణంలో మీడియా సమావేశం, గ్రామస్థులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ సమాజాన్ని ఒకే వేదికపై తీసుకు వచ్చి సమస్యలు పరిష్కరం చేయాల్సిన పెద్దలే సమస్యలు సృష్టించి దిగజారుడు మాటలు మాట్లాడటం దెయ్యాలువేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. ఒక దళిత మాదిగ మహిళపై దిగజారి మాట్లాడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.మహిళతో పెట్టుకుంటే మసైపోతావని హెచ్చరించారు.ఒక ఎం.ఆర్.పి.ఎస్, సంఘానికి పోలిట్ బ్యురో సభ్యుడవైఉండి దిగజారుడు మాటలు సాటి మాదిగ మహిళలపై మాట్లాడటం మాదిగసమాజం తలవంచుకునేలా ఉందని తెలిపారు.ఇదేనా మనమాదిగ సమాజానికి ఇచ్చేగౌరవం అని ప్రశ్నించారు. కులాలకు, మతాలకు,అతీతంగా సహాయ సహకారాలు అందించే చిరుఉద్యోగిపై,చిల్లరరాజకీయాలు చేయడంతగదని వారు పేర్కొన్నారు.కష్టంవస్తే సహాయం చేసేగుణం ఉంగుటూరు అలివేలు,కు ఉందని సాటి గ్రామస్తులు ముక్తాకంఠంతో చెప్పారని వారన్నారు. ఎమ్మార్,పి.ఎస్,పై ఏనాడు విమర్శలు చేయలేదని,అలాని కార్యకలాపాలు నిర్వహించలేదని వారు సూచించారు. అలాంటి మహిళపైమాట్లాడటం న్యాయబద్ధంగాఉందని వారు ప్రశ్నించారు. నిజానిజాలకు అతీతంగా బతుకుదేరువుకోసం,ఊరుచివర చిన్నదుకాణం పెట్టుకుంటే దాన్ని కూల్చేదాకా అధికారులను పక్కదోవపట్టించి కూల్చారే ఇదేనా సాటిమహిళకు ఇచ్చేభద్రతని వారుఆరోపించారు. మండల కేంద్రంలోమెయిన్ రోడ్డుపై డ్రైనేజీలపై ఎన్ని షాప్ లు ఉన్నాయెూ అధికారులకు కనిపించడంలేదాని? వారడిగారు. చట్టాలు ఉన్నాయి.చట్టబద్ధంగా కోర్టులోనే తేల్చుకుంటాంమని స్పష్టంచేశారు. బాధ్యులపై సాక్ష్యాధారాలతో కేసుపెట్టించి ఒక మహిళలకు జరిగిన అన్యాయంపై న్యాయ స్థానంలో ప్రశ్నింస్థామని, న్యాయం జరిగే వరకు అండగా దళిత సంక్షేమ సంఘం అండగా ఉంటుందని వివరించారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఉలీగల్ చైర్మన్ సీనియర్ న్యాయవాది అవులూరి సత్యనారాయణ, బహుజన నాయకులు నడిపిండి మధు మహారాజ్,అంబేద్కర్ యువజన సంఘం పోలవరం జిల్లా నాయకులు ములకలపల్లి కిషోర్, మహిళలు, గ్రామస్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## గుంతకల్లు శ్రీశైల సూర్య సింహాసన మఠం నందు ప్రత్యేక పూజలు



**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు శ్రీశైల సూర్య సింహాసన మఠం నందు సోమవారం అర్ధరాత్రి నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార పండితా రాధ్య స్వాములు మాట్లాడు తూ ప్రతి అమావాస్యకు స్వామివారికి సుగంధ ద్రవ్యా లు పంచామృతాలతో అభిషేకిస్తామని తెలిపారు. అనంతరం వివిధ రకాల పువ్వులతో అలంకరించి బిల్వార్చన ప్రత్యేక పూజలు చేశామని అన్నారు. ఈ పూజలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదలను స్వీకరించి ఆశీర్వచనలు పొందారు.

## పాతపట్నంలో ప్రజా దర్బార్ ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** జిల్లా పాత పట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ఈ రోజు తే 16/06/2026 ది మంగళవారం నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవింద రావు.ఈ ప్రజా దర్బార్ లో, 32 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## మరణవార్త విని బాధపడ్డాను!...

**రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిర్యాల శిరీషా దేవి!...**



**వి.ఆర్.పురం,జూన్16(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఇటీవల మండలం జెడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, తల్లి గంగమ్మ,మృతిచెందడం తెలిసి బాధపడ్డానని,రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిర్యాల శిరీషా దేవి,అన్నారు.మంగళవారం తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు,జడ్పీ.టి.సి రంగారెడ్డి, రేఖపల్లిలోని వారిఇంటికివెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.కుటుంబ వివరాలుఅడిగితెలుసుకున్నారు.ఓదార్చారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస రావు, జనసేన అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,సీనియర్ నాయకులు బీరకా సూర్య ప్రకాష్ రావు,ఐ.టి.డి.పి, నాయకురాలు ఆకోజు భాగ్యలక్ష్మి,బొర్రా నరసింహారావు,జంగాల మల్లి కార్జునరావు,ముత్యాల చంద్రశేఖర్, సవలం రాజేంద్రప్రసాద్, బొర్ర ఆదినారాయణ,భాను రేపు శివ, పెట్ట ముత్యాలరావు,కడుపు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడు సచివాలయంలో ఆకస్మిక తనిఖీడి.ఎల్.డి.వో శివారెడ్డి సచివాలయ సిబ్బందికి డి ఎల్ డి ఓ వార్నింగ్



**నంద్యాల (శిరివెళ్ల) ప్రజాజ్యోతి:జూన్=16** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ సచివాలయాన్ని డి.ఎల్.డి.వో అధికారి శివారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో సమావేశమై కార్యాలయంలో జరుగుతున్న వివిధ సేవలు ప్రజల విన్నపాలపట్ల సచివాలయ సిబ్బందికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కొందరు సిబ్బంది కంప్యూటర్లో అప్లికేషన్ కోసం చేతివాటం ప్రదర్శిస్తూ జీతం కాకుండా అదనంగా సంపాదిస్తున్నారని విమర్శలు అధికంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన తనిఖీ చేసినట్లు తెలియజేశారు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సచివాలయ రికార్డులను పరిశీలించిన ఆయన, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలని సిబ్బందికి సూచించారు. విధుల నిర్వహణలో అవినీతికి బంధు ప్రీతికి ప్రలోభాలకు నాటు కోళ్లు ఫుల్ బాటిల్లు అంటూ సచివాలయ సిబ్బంది గోల్మాల్ విధంగా ప్రవర్తించకుండా నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సిరివెళ్ల ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, డిప్యూటీ ఎంపీడీవో అశ్వినీకుమార్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాంధ్ర జిల్లా స్థాయి పోటీలకు గొల్లప్రోలు విద్యార్థుల ఎంపిక

## ప్రతిభ చాటిన ఆరుగురు విద్యార్థులు బహుమతులతో సత్కరించిన ఎంపీడీవో, ఎంఈఓలు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు:** పాఠశాల, మండల స్థాయి యోగాంధ్ర పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గొల్లప్రోలు మండల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాకినాడ జేఎన్టీయూ వేదికగా జరుగుతున్న యోగాంధ్ర జిల్లా స్థాయి సెలక్షన్స్ బరిలో నిలిచేందుకు గొల్లప్రోలు మండలం నుంచి మొత్తం ఆరుగురు విద్యార్థులను పంపించినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని మూడు ప్రముఖ ప్రభుత్వ పాఠశాలలైన జెడ్పీ హైస్కూల్ (చేబ్రోలు), జెడ్పీ హైస్కూల్ (దుర్గాడ), జెడ్పీ హైస్కూల్ (తాటిపర్తి)ల నుంచి ఈ విద్యార్థులు ఎంపికై మండల కీర్తిని చాటారు. ఈ విద్యార్థులకు గొల్లప్రోలు మండల యోగా ట్రైనర్ మేడసాని వెంకట సత్యనారాయణ ప్రత్యేక శిక్షణ ఇచ్చి, జిల్లా పోటీలకు సిద్ధం చేశారు.

**అధికారుల ఘన సత్కారం**

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై, యోగాలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. సెలట్ రాజు మండల విద్యాశాఖాధికారి వెన్నా శ్రీనివాసరావు , మరియు ఎంఈఓ .2 బొడ్డేటి వెంకట శివప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ వారిని బహుమతులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉవుందని, యోగా వంటి ప్రక్రియలు వారి శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయికి చేర్చిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను వ్యాయామ ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ ఏ. రామకృష్ణ నాగేశ్వరరావు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎటపాక మండల సమస్యలపై ఎమ్మెల్యేకు జనసేన వినతి

### రోడ్లు, తాగునీరు, వైద్య సేవలు, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

### సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ



**ఎటపాక, జూన్ 16 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని పలు ప్రధాన సమస్యలను జనసేన పార్టీ నాయకులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం చింతూరులో ఎమ్మెల్యేను జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు మారసు గంగాధర్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎటపాక-కన్నాయిగూడెం రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. త్రిపురపెంటవీడు పుష్కరఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు శ్రీరాంనగర్ కాలనీలో తాగునీటి సమస్య నివారణకు వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. అలాగే స్థానికంగా అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని పోలవరం నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టి ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని ఖాళీగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రంపై ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సానుకూలంగా స్పందించారు. ఎటపాక-కన్నాయిగూడెం రహదారి సమస్యపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తానని తెలిపారు. అలాగే వరద నివారణ చర్యలు, వైద్యుల భర్తీ, నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొల సతీష్, యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్, కార్యదర్శి రాపోలు కుమార్, ప్రధాన కార్యదర్శి కార్తీక్, నాయకులు సాయి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై భారీగా చేరికలు







: ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి

**పొట్లవాయిగూడెం, కరకగూడెం గ్రామాల్లో వైఎస్ఆర్సిపి, సిపిఎం నుండి 57 కుటుంబాలు టిడిపిలో చేరిక.**

**కూనవరం మండలంలో టిడిపి దిమ్మెను ఆవిష్కరించిన ఎమ్మెల్యే.**

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.**

**కూనవరం, జూన్ 16: ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వ విధి విధానాలు, ప్రజా రంజక పాలనకు ఆకర్షితులై నియోజక వర్గంలో వివిధ పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ మిర్యాల శిరీష దేవి పేర్కొన్నారు. మంగళవారం కూనవరం మండలం పొట్లవాయి గూడెం, కరకగూడెం పంచాయతీలలో పర్యటించిన ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్ఆర్సిపి మరియు సిపిఎం పార్టీలకు చెందిన 57 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కరకగూడెం మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు, అరవ చంద్రశేఖర్, దన్నూరి మున్నేశ్వరావు, మడకం లక్ష్మి నారాయణల ఆధ్వర్యంలో పొట్లవాయిగూడెం నుండి 15కుటుంబాలు, గొమ్మయ్యగూడెం నుండి 2 కుటుంబాలు, కరకగూడెం నుండి 40 కుటుంబాల నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టిడిపి దిమ్మె ఆవిష్కరణ సమస్యల పరిష్కారం: ఈ సందర్భంగా పొట్లవాయిగూడెం గ్రామస్తులు నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి దిమ్మెను ఎమ్మెల్యే అగర వత్తులు వెలిగించి అధికారికంగా ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ/సమావేశంలో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన పలు స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరి ష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. "కూనవరం మండలంలో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా.. స్థానిక మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షుల ద్వారా నా దృష్టికి తీసుకురావాలి. పరిష్కారం కాని ఏ పనైనా సరే నేరుగా నాకు తెలియజేస్తే, వాటిని వెంటనే పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని ఎమ్మెల్యే శిరీష దేవి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే గారు టేకుబాక గ్రామంలో పర్యటించి, అక్కడ స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన హామీ ఇచ్చారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ భారీ చేరికల కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమా, క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము, కో-క్లస్టర్ ఎస్.కె. రసూల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, కార్యదర్శి చింతం రమేష్, ట్రెజరర్ సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ దాసరి నాగేశ్వరరావు, బుడుగుల రవి పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్, కొక్కిరేణి ఆదినారాయణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, తెలుగు యువత నాయకులు వెల్లకి వెంకన్న, చింతల సాయి, సీనియర్ నాయకులు పరిటాల వెంకన్న, రమేష్, వెంకటాయపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు సోలె రవి కిషోర్, బూత్ కన్వీనర్ మడకం వెంకటరత్నం, మడకం రవి, సింహాద్రి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, దన్నూరి కరక సాంబ, ప్రధాన కార్యదర్శి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముప్పినబోయిన నాగరాజు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఐకి గుడ్‌బై.. పీపీఐకి మారనున్న కేంద్రం!

ధరల తీరును మరింత ప్రతిఫలించే విధంగా వస్తు, సేవలకు ఉత్పత్తిదారుల ధరల సూచీ (పీపీఐ)ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించింది. ప్రస్తుతం ప్రతి నెలా విడుదల చేస్తున్న టోకు ధరల ఆధారిత సూచీ స్థానంలో వచ్చే ఐదేళ్లలోపు దీన్ని పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టనుంది. దేశవ్యాప్తంగా మే నెలకు అన్ని కమోడిటీలకు సంబంధించి అవుట్‌పుట్ పీపీఐ 109.6 శాతంగా నమోదైంది. ఏప్రిల్‌లో ఇది 108.6 శాతంగా ఉంది. తయారీ రంగానికి సంబంధించి ప్రయోగాత్మక ఇన్‌పుట్ పీపీఐ మే నెలకు 104.9గా ఉంది. ప్రయోగాత్మక విధానంలో విడుదల చేస్తున్న ఈ డేటా నాణ్యతను పరిశీలించి, భాగస్వాముల అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రస్తుతం ఇదే విధానం అమల్లో ఉంది. దీంతో భారత్ సైతం డబ్ల్యూపీఐ నుంచి పీపీఐకి మారాలంటూ ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) చాన్నాళ్లుగా కోరుతోంది. దీనికితోడు నీతిఆయోగ్ వర్కింగ్ గ్రూప్ ఇటీవలే చేసిన సిఫారసుల మేరకు పీపీఐకి మారాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక ఉత్పత్తి తయారీ లేదా సేవను అందించేందుకు కంపెనీకి అయ్యే వ్యయాన్ని ఇన్‌పుట్ ప్రైస్ రూపంలో, తయారీ అనంతరం ఆయా సంస్థలు విక్రయించే ధరను అవుట్‌పుట్ ప్రైస్ రూపంలో డేటాను విడుదల చేయనున్నారు. ఇన్‌పుట్ ధరలు పెరుగుతుంటే (కంపెనీలు వినియోగించే ముడి సరుకులు, విడిభాగాలు, మైక్రోచిప్‌లు తదితర), అంతిమంగా కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తుంటాయి. దాంతో రిటైల్ ధరలు పెరుగుతాయి. ఈ డేటాకు అనుగుణంగా ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం తగిన దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. పీపీఐ అవుట్‌పుట్ ప్రైస్‌కు రవాణా, పన్నులు, వర్తకుల మార్జిన్‌లు కలిసి రిటైల్ ధరలు నిర్ణయమవుతాయి

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ఇంటింటా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య



**కౌతాళం, జూన్ 16 ప్రజా జ్యోతి** నిన్నటి రోజున నుండి కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం నిర్వహించిన(సర్) ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల ఇంటింటా సర్వే కార్యక్రమంలో ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి పిలుపు మేరకు మంగళవారం రోజున గోతులదొడ్డి గ్రామంలో గ్రామ బూత్ లెవెల్ అధికారులు మరియు మా తెలుగుదేశం కుటుంబ సభ్యులు బూత్ కన్వీనర్ లతో కలిసి ప్రతి ఓటర్ సమస్యలను విని పరిష్కారం చూపుతూ, దీని ద్వారా అక్రమ, డూప్లికేట్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా ఈరోజు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్కే గోవిందు, అధికారులు,గ్రామ తలారి,రఘు, మచ్చా,దుర్గయ్య మొదలగు వారు పాల్గొనడం జరిగినది

## ఈనెల 18న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయండి



**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** రేపు జూన్ 18న గురువారం అఖిలభారత రైతు కూలీ సంఘం అనంతపురం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మంగళవారం గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పార్కు దగ్గర అఖిల భారత రైతు కూలీ సంఘం గుంతకల్లు జిల్లా కమిటీ సభ్యుడు, టి. రామాంజనేయులు ఆధ్వర్యం లో జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. రామాంజనేయులు మాట్లాడుతూ ఈ జిల్లా మహాసభను గార్లదిన్నె మండల కేంద్రంలో నీటి. కన్వెన్షన్ హాల్, మర్తాడు క్రాస్, ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర పోస్టర్లు జూన్, 18" గురువారం జిల్లా మహాసభలు జరుగుతాయని రైతులు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చా రు. కసాపురం మండల కార్యదర్శి, ఎం.జక్కన్న, మోహన్ నాయక్, చిన్న నాగన్న, బి శేఖర్, జయ రాముడు, సాయి, శాంతమ్మ, మస్తానమ్మ,పార్వతి తదితరులు పోస్టర్లను విడుదల చేశారు.

## హోంమంత్రి అనిత పై మాజీ మంత్రి అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించిన బనగానపల్లె జనసేన పార్టీ మహిళా నాయకురాలు జాఫరున్నిస



**బనగానపల్లె:జూన్=16 ప్రజాజ్యోతి** రాజ్యాంగ పదవిలో ఉన్న ఒక దళిత మహిళ అయినటువంటి హోం మంత్రి అనిత ని రాజకీయంగా ఎదుర్కోలేక కట్టుబొట్టుపై విమర్శలు చేయడం హాస్యాస్పదం రాజకీయాల్లో విమర్శలు విధానపరంగానే ఉండాలి కానీ మహిళలను కించపరిచే విధంగా ఉండకూడదు ఇది ఒక అనిత గారి పైన కాకుండా సగటు మహిళలందరినీ కించపరచడమే కావున ఈ వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని సగటు మహిళలందరికీ క్షమాపణ చెప్పవలసినదిగా బనగానపల్లె జనసేన పార్టీ మహిళా నాయకురాలు జాఫరున్నిస కూటమి ప్రభుత్వం తరపున తెలియజేయడమైనది

## అమర్నాథ్ గౌడ్ త్యాగం మరువలేనిది ఎన్ఎండీ ఫిరోజ్‌లి




**నంద్యాల, :జూన్ =16 ప్రజాజ్యోతి** బాపట్ల జిల్లా ఉప్పలవారిపాలేనికి చెందిన 13 ఏళ్ల బాలుడు, ఉప్పాల అమర్నాథ్ గౌడ్ దారుణ హత్యకు గురై నేటితో మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, నంద్యాల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నంద్యాల పార్టీ కార్యాలయం నుంచి పద్మావతి నగర్ ఆర్చి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఏర్పాటుచేసిన అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ... తన సోదరిని వేధించిన వైసీపీ నాయకులను ధైర్యంగా ఎదిరించి, ప్రాణాలర్పించిన అమర్నాథ్ గౌడ్ త్యాగం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నారని, అప్పట్లో జరిగిన ప్రజా తీర్పు ద్వారా వైసీపీకి 11 సీట్లు ఇచ్చి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సాదిస్తోందని, ప్రజల మద్దతు ఎప్పుడూ అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వానికే ఉంటుందని తెలిపారు . అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాలుడి త్యాగాన్ని ఎప్పటికీ మరువబోమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లెల్ల శ్రీరాములు, రమణయ్య గౌడ్, గోవిందు నాయుడు, ఉప్పర సురేష్ కుమార్, రామచంద్రుడు, బుగ్గ రాముడు , మరాఠీ సూరి, పద్మ, నాగరత్నమ్మ, మధు సాయి, మంజుల సుబ్బరాయుడు, వడ్డే జనార్ధన్, మారుతి కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంగడి వీధిలో పోలీస్ కళా జాగృతి బృందం అవగాహన నాటిక








**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ జూన్ 16 :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అంగడి వీధిలో మంగళవారం సాయంత్రం "పోలీస్ కళా-జాగృతి బృందం" ప్రత్యేక నాటికలు, పాటల ప్రదర్శనలు నిర్వహించింది. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బృందం ఇన్‌చార్జి జి. నరసరామ్ నేతృత్వంలో "ఓ యువతా... మేలుకో" అనే నాటకాన్ని ప్రదర్శించి మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీకే దిన్నె సీఐ బాలమద్దిలేటి మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈగల్ టీం సభ్యులు ఆయూబ్ ఖాన్, గురుశేఖర్ ఆధ్వర్యంలో "యువతా మేలుకో -- మత్తు నుండి తేరుకో", "డ్రగ్స్ వద్దు -- జీవితం ముద్దు", "మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం -- భవిష్యత్తును కాపాడుకుందాం" అనే నినాదాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తుపదార్థాల విక్రయం, వినియోగం లేదా ఆశ్రయం కల్పిస్తున్న వారి సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఫ్యాక్షన్ జోన్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది, కళా-జాగృతి బృంద సభ్యులు సుశీల, మేషక్, ఉదయ్, శ్రీరామ్, మధు, కరుణాకర్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలి; ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ

**ఖచ్చితమైన ఓటర్ జాబితా రూపకల్పనకే ఓటర్ సర్వే**

**ఓటర్ల జాబితా సవరణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి**

**పోడూరులో ఓటర్ సర్వే పాల్గొన్న ఏఎంసీ డైరెక్టర్**

**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -16 :** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆచంట ఏఎంసి డైరెక్టర్ బండి సత్యనారాయణ సూచించారు. పోడూరు 153 బూత్ లో బీఎల్వో యు. పునీత్, టిడిపి బూత్ కన్వీనర్ బొంతు ఆంజనేయులు, ఏఎంసీ డైరెక్టర్ బండి సత్యనారాయణలతో కలిసి మంగళవారం ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందించారు. ఈ సందర్భంగా బండి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ మంత్రి, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని ఉద్దేశంతో సమగ్ర సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు అన్నారు. ఖచ్చితమైన ఓటర్ జాబితా దిశగా తప్పులు లేకుండా సమగ్ర సర్వే రూపకల్పన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ క్రమంలో ఆయా పోలింగ్ కేంద్రాలకు చెందిన బిఎల్వోలు ప్రతీ ఇంటికి వచ్చి సర్వే చేపడతారన్నారు. ప్రతీ ఇంటికి బిఎల్వోలు వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలు అందిస్తారని వాటిని ఓటర్లు, లేదా నివాసితులు పూర్తి చేసి అందించాలన్నారు. బిఎల్వోలు నివాసాలకు వచ్చినప్పుడు ఎన్నికల కమీషన్ తెలిపిన 12 అంశాల్లో ఎదొక ఆధారం చూపాలన్నారు. కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ జిరాక్స్, 2002 ఓటింగ్ ప్రకారంగా 40 ఏళ్ల తక్కువ వయసు కలిగిన కోడళ్ళు తల్లి, తండ్రి, తాతయ్య, ఒక కుటుంబ సభ్యుని ఓటర్ ఐడి వివరాలు తెలపాల్సి ఉందన్నారు. అర్హులైన ఏ పౌరుడు ఓటు హక్కును కోల్పోకుండా బీఎలీలు, బీఎల్ఎలు సమన్వయంతో ప్రత్యేకఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకే ఈ సమగ్ర ఓటర్ సర్వేను ఎన్నికల కమిషన్ చేపట్టిందని స్పష్టం చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# జనసేనని బాటలో నడవాలి : హరీష్ బాబు

**మినిమించిలిపాడులో జనసేన గ్రామసభ**

**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -16 :** ప్రజాసేవే ధ్యేయంగా.. ప్రజా సమస్యల పరిష్కారమే పరమవదిగా జనసేన అధినేత, జనసేనని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్తున్నారని, ఆయన ఆశయ బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జనసేన పోడూరు మండల అధ్యక్షుడు జనసేనపార్టీ పోడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి ప. గో. జిల్లా జిల్లా జాయింట్ సెక్రటరీ రావి హరీష్ బాబు నాయకులు కార్యకర్తలకు సూచించారు. పోడూరు మండలం మినీమించిలిపాడులో మంగళవారం "సేనాని బాటలో సైన్యం" అనే కార్యక్రమంతో "మన ఊరు - మన బాధ్యత" అనే స్ఫూర్తితో, పొడూరు మండల వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలోనూ జనసైనికులలో సరికొత్త ధైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 8 గ్రామాల్లో పర్యటించే ప్రణాళికలో భాగంగా 4వ గ్రామం మినిమించిలిపాడు గ్రామంలో జనసైనికులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆలోచనా విధానాన్ని, జనసేనాని ఆశయాలను కార్యకర్తలకు వివరిస్తూనే, స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ఎలా ముందుకు వెళ్ళాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చి చేశారు. దేశ సమగ్రతను, రక్షణను కాపాడే ఆలోచనతో నిన్న ఢిల్లీ వేదికగా నిర్వహించిన కార్యక్రమం ఒక భారతీయుడిగా, ఒక జనసైనికుడిగా మనందరికీ ఎంతో గర్వకారణం. అక్కడ మన అధినేత ప్రతిపాదించిన అంశాలను, దేశ ప్రయోజనాలను నిన్న మేము గల్లీ స్థాయిలో (మన గ్రామంలో) ప్రస్తావించుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. అధినేత ఆలోచనలకు అనుగుణంగా, అదే స్థాయిలో మనం కూడా క్షేత్రస్థాయిలో అడుగులు వేయడం ఆనందంగా ఉంది అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన 4 గ్రామాల్లో కూడా పర్యటనను పూర్తి చేసి, సేనాని ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న 14 మంది సభ్యుల టీం అంతా



# నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు, జూన్ 16 (ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ నిధుల ద్వారా రూ. 6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే, అత్యంత తక్కువ సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన టీడీపీ నాయకులు రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా అవసరాలను గుర్తించి వేగవంతంగా స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం అభినందనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బా రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం మరియు వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి శ్రీనివాసరావు



**కోవెలకుంట్ల:జూన్=16 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని యాడ్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కోవెలకుంట్ల సింగిల్ విండో చైర్మన్ గువ్వల సుబ్బారెడ్డి ని మార్కెట్ యార్డ్ సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక్కడ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న నారాయణస్వామి సెలవు పై వెళ్లడంతో మార్కెటింగ్ శాఖ జెడి సెక్రెటరీ గా తనకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని శ్రీనివాసరావు అన్నారు. కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది కంబయ్య, మద్దిలేటి రెడ్డి , పార్థసారధి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేశఖండన విందు కార్యక్రమానికి హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె:జూన్=16 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం యస్ టి అర్బన్ కాలనీ కి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు ఈసారి శ్రీనివాసులు కూతురు కేశఖండన విందు కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గోన్నారు.

# రజస్వల మహోత్సవంలో

**పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం చింద్రాడ వారి రజస్వల మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం తామర గ్రామానికి చెందిన చింద్రాడ మన్మదరావు ఢ జ్యోతి దంపతుల కుమార్తె "సుస్మా శ్రీ "రజస్వల మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

# మహిళల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను తెలుగు మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు



**గుంతకల్లు జూన్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరి యు గుంతకల్ టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నా రాయ ణ స్వా మి ఆదే శాల మేర కు, టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ఆధ్వర్యంలో గుంతకల్లు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చిత్రపటానికి కోడిగుడ్లు వేసి నిరసన తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కూటమి తెలుగు మహిళా నాయకులు మరియు కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని, చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరం గ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ అంజలి, మాజీ కౌన్సిలర్ జయమ్మ, మాజీ కౌన్సిలర్ విద్యా రాణి, మాజీ కౌన్సిలర్ మెరున్నిసా బేగం, జనసేన వీర మహిళ బండి చంద్రకళ, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు వన గొంది విజయలక్ష్మి, సంచార జాతుల నాయకురాలు ఇందిరమ్మ, టీడీపీ జిల్లా కార్యదర్శి జీవిత, బి.ఎల్. లక్ష్మి, జనసేన నాయకురాలు వీరమ్మ, సుజాత, స్రవంతి, సుంకమ్మ తదితర మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో "కూటమి" రెండేళ్ల పాలనపై ఘనంగా విజయోత్సవ సభ








**అన్నవరంలో వన్ రిసార్ట్లో ఘనంగా కార్యక్రమం**

**--నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమంపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వివరణ**

**--భారీగా హాజరైన కూటమి నాయకులు,కార్యకర్తలు**

**--పసుపుమయమైన ""అన్నవరం"**

**కాకినాడ జిల్లా జూన్ 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో మంగళవారం శంఖవరం మండలం అన్నవరం వన్ రిసార్ట్లో విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి,స్వర్గీయ వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారం భించారు.ముందుగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే సత్యప్రభ పరిశీలించారు.ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. నియోజ కవర్గంలో రహదా రులు, తాగునీరు, విద్య,వైద్యం తదితర రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించిన ఆమె,రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాల ద్వారా అన్ని వర్గాల ప్రజ లకు ప్రయోజనం చేకూరు తోం దని తెలిపారు.ఈ కార్య క్రమం లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ శ్రీనివా సరావు, పరిశీ లికురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి,జనసేన సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ,బీజేపీ ఇం చార్జి కుండల సాయి కుమార్ యాదవ్,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ,రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్,ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి ,సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,నాయకులు జ్యోతుల పెద బాబు,వీర్ల సూరి బాబు, బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు, సూతి బూరయ్య, బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, గాబు కృష్ణమూర్తి, బస్వా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు, గొంతిన సురేష్, మంతెన వెంకటరమణ,ఇళ్ల అప్పారావు, పెంటకోట మోహన్, దాసం శేషారావు,కరణం సుబ్రహ్మణ్యం గాబు సుభాష్,తలపంటి బుజ్జి,అంబటి బుజ్జి, వెలుగుల నాని, గోపిశెట్టి శ్రీను,రామకుర్తి కామేష్,గంగిరెడ్ల మణ ికంఠ,దలే జ్యోతి,సిడిపివోలు పద్మావతి, వెంకటలక్ష్మి, ఎంపీడీఓ ఎంవిఆర్ కుమార్ బాబు,కూటమి నాయకులు, కార్య కర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం ప్రారంభమైన .. కంబదూరు విద్యార్థులకు అందని యూనిఫామ్‌లు, బ్యాగులు



**కంబదూరు జూన్ 16:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన యూనిఫామ్‌లు, స్కూల్ బ్యాగులు ఇప్పటివరకు చేరకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్‌లు, బ్యాగులు, ఇతర విద్యా సామగ్రి అందుబాటులోకి వచ్చేవి. అయితే ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై కొన్ని రోజులు గడిచినా కంబదూరు మండలానికి ఇంకా సరఫరా కాకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ప్రస్తుతం విద్యార్థులు పాత బ్యాగులతోనే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరు విద్యార్థులు చినిగిపోయిన బ్యాగుల్లోనే పుస్తకాలు మోస్తూ పాఠశాలలకు వెళ్తుండటంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ విద్యా కిట్లను అందిస్తున్నప్పటికీ, కంబదూరు మండలానికి మాత్రమే ఎందుకు ఆలస్యం జరిగిందనే ప్రశ్న వినిపిస్తోంది. ఈ విషయమై మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఉమాపతిని వివరణ కోరగా, జిల్లాలోనే అనేక మండలాలకు ఇప్పటికే యూనిఫామ్‌లు, బ్యాగులు చేరాయని, అయితే కంబదూరు మండలానికి ఇంకా సరఫరా కాలేదని తెలిపారు. గతంలో జిల్లా కేంద్రాల ద్వారా పంపిణీ జరిగేదని, ప్రస్తుతం నేరుగా విజయవాడ నుంచి మండలాలకు సరఫరా చేస్తున్నందున కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లోగా బ్యాగులు, యూనిఫామ్‌లు మండలానికి చేరుకుని విద్యార్థులకు పంపిణీ చేస్తామని ఎంఈఓ ఉమాపతి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. అయితే విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సరఫరా ప్రక్రియను వేగవంతం చేసి, యూనిఫామ్‌లు, బ్యాగులను త్వరితగతిన అందించాలని విద్యార్థుల తల్లిదం ద్రులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి,గంగవరంలో విషాదం






**కాకినాడ జిల్లా జూన్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రౌతులపూడి మండలం గంగవరం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సుర్ల రమేష్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.స్థానికంగా ఎలక్ట్రికల్ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే కుటుంబ సభ్యులు,గ్రామస్తులు రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.జనసేన కార్యకర్తగా చురుకైన పాత్ర సుర్ల రమేష్ జనసేన పార్టీ కార్యకర్తగా గ్రామంలో గుర్తింపు పొందాడు.పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరితో సత్సంబంధాలు కొనసాగించేవాడని పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు.నమ్మకమైన కార్య కర్తను కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల రోదనలు. రమేష్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.చేతికి అందిన కొడుకు కళ్లముందే మృతదేహంగా మారిపోవడంతో తల్లిదండ్రులు కొండ బాబు,రమణమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు "కష్టపడి పని చేస్తూ మమ్మల్ని పోషిస్తున్న కొడుకు దూరమయ్యాడు. ఇక మా పరిస్థితి ఏమిటి?" అంటూ వారు గుండెలవిసేలా రోదించారు.రమేష్ మృతితో గంగవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గ్రామస్తులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువకులు ఆయనకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియలు గ్రామంలో కన్నీరుమున్నీరుతో నిర్వహించారు.

## ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ సర్వే..

సర్వే నిర్వహిస్తున్న బి ఎల్ ఓ.......



**చాగలమర్రి జూన్ 16 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలోని పెద్దమకానం వీధిలో మంగళవారం ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను సంబంధిత బి ఎల్ ఓ, వీఆర్వో ఇమామ్ హుస్సేన్ నిర్వహించారు. ఇంటింటా ఎన్యుమరేషన్, అభ్యంతర దరఖాస్తుల పరిశీలన చేశారు. సర్వేలో గ్రామంలో లేని వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించడం జరిగింది. ఇందులో నకిలీ ఓట్లను కూడా గుర్తించేందుకు వీలవుతుందని తెలియజేశారు. ఓటు హక్కు లేని ప్రతి పౌరుడు కూడా ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## ముందస్తు సార్వా సాగుకు రైతులు సిద్ధం కావాలి : ఏవో

పి.పోలవరం, కొమ్ముచిక్కాలలో

కేత్ బచావో అభియాన్ కార్యక్రమం



**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -16** : కాలువలకు నీటి విడుదల చేసినందున ముందస్తు రైతులందరూ సార్వాసాగుకు సిద్ధం కావాలని పోడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. విశ్వాసరావు అన్నారు. పోడూరు మండలం పి.పోలవరం, కొమ్ముచిక్కాల గ్రామాలలో నిర్వహించిన కేత్ బచావో అభియన్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలకు నీరు విడుదల చేసినందున రైతులందరూ సార్వ నారుమళ్ళకు సిద్ధం కావాలని, త్వరితన నారుమలు వేసి ముందస్తు సాగుకు సహకరించాలని కోరారు. వరి సాగు వ్యర్థాలను కాల్చడం ద్వారా భూసారం తగ్గుతుందని స్పష్టం చేశారు. రసాయనక ఎరువులు వాడకం ద్వారా పెట్టుబడులు పెరిగి నష్టం వాటిల్లుతుందన్నారు. సేంద్రియ సాగు విధానాలను రైతుల అవలంబించి తక్కువ ఖర్చుతో లాభసాటి సాగు విధానం అవలంబించాలన్నారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఏ ఈ ఓ చిరంజీవి, వీఏఏ లు కే. రామకృష్ణ, కే .రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

## కేశఖండన కార్యక్రమానికి హాజరైన కాట సాని ఓబుల్ రెడ్డి



**బనగానపల్లె:జూన్=16 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం శ్రీ వెంకాయపల్లె రేణుకా ఎల్లమ్మ దేవస్థానం నందు బనగా నపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన గోదా ఎల్లయ్య మనవళ్లు నిహాల్ , యశ్విక్ జై చిన్నారుల కేశ ఖండన కార్యక్రమానికి హాజరు అయిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఈ కార్యక్రమంలో అంబటి రవి రెడ్డి, నొస్సం సాంబశివారెడ్డి, సంజీవ గౌడ్,తదితరులు పాల్గోన్నారు.

## ఆక్వా రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి: ఆక్వా రైతులు

పోడూరు డిటి సత్యనారాయణకు వినతిపత్రం అందచేత



**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -16** : ఆక్వా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసి రైతులకు అండగా నిలవాలని ఆక్వా సంఘ రైతులు కోసూరు రంగరాజు, అల్లూరి శ్రీనివాసరాజు కోరారు. మంగళవారం ఆక్వా రాష్ట్ర సంఘం పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ వి.సత్యనారాయణకు ఆక్వా సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులు మాట్లాడుతూ ఫీడ్ కంపెనీలు తరచూ మేత ధరలు పెంచేయడంతో పెట్టుబడును భారంగా మారాయి అన్నారు. ఈ క్రమంలో రొయ్యల ధరలు తగ్గడం ఆక్వా సాగులో రైతులందరం ఇబ్బందులు పడుతున్నామన్నారు. వినతి పత్రం ద్వారా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళు తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు రమేష్ రాజు, బొంతు కాశీవిశ్వనాదం, చిలుకూరి ప్రసాద్, బొక్కా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీకాలతోనేపాడి పశువులకు రోగ నిరోధక శక్తి.

డాక్టర్ అనిల్.



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం టీకాలు వేయించడం ద్వారా పాడి పశువులు లో రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాయని కొరసవాడ పశు చికిత్సలయం పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ తెలియజేశారు. మంగళవారం బూరగాం గ్రామంలో జబ్బ వాపు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా పాడిపశువులలో వర్షాకాలంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సునాయుడు, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్.. ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?

టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సునయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. ఇటీవల విడుదలైన కుబేర చిత్రంలో కీలక పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన సునయన, గత ఏడాది నుంచి దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సినీ వర్గాల్లో కూడా వీరి సంబంధంపై చర్చలు జరిగాయి. అంతేకాకుండా కొద్ది నెలల క్రితం ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా తన నిశ్చితార్థాన్ని ప్రకటించినట్లు భావించారు. అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు. అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10వ్ర జత్రీఖంం', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ' , రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



## తెరపైకి మరో స్టార్ కిడ్.. రాజ్‌కుమార్ హిరాణీ కొడుకు 'ప్రీతమ్ అండ్ పెడ్రో' ట్రైలర్ రిలీజ్!

ఇటీవలే 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ ప్రముఖ నటుడు అర్షద్ వార్సి, ఇప్పుడు సరికొత్త సైబర్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ప్రీతమ్ అండ్ పెడ్రో' వెబ్ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో డిజిటల్ ప్రపంచంలో జరిగే సైబర్ క్రైమ్, కిడ్నాప్ కేసు చుట్టూ తిరుగుతూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఒక పోలీస్ ఆఫీసర్, ఒక హ్యాకర్ మధ్య కుదిరిన వింతైన భాగస్వామ్యం, వారిద్దరూ కలిసి చేసే ప్రమాదకరమైన సైబర్ ఛేజింగ్, దీనికి తోడు కామెడీ, సస్పెన్స్, మిస్టరీ కలబోతగా ఈ సిరీస్ రూపొందింది. ఈ సిరీస్‌లో అర్షద్ వార్సి ఒక క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఆఫీసర్ 'పెడ్రో' పాత్రను పోషించారు. పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్‌పై సైబర్ సెల్‌కు వచ్చిన ఆయన, అక్కడ ఒక మినిస్టర్ కొడుకును రక్షించే క్రమంలో 'ప్రీతమ్' అనే యంగ్ హ్యాకర్‌తో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఈ ప్రీతమ్ పాత్రలో ప్రముఖ స్టార్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ కుమారుడు 'వీర్ హిరాణీ' నటుడిగా బాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. గతంలో 'మున్నాభాయ్ వీదీదీూ' క్లైమాక్స్‌లో సర్ప్యాట్ కొడుకుగా కాసేపు మెరిసిన వీర్, ఇప్పుడు పూర్తిస్థాయి హీరోగా ఎంట్రీ ఇస్తుండటం విశేషం. కాగా, ఈ ఇద్దరినీ ముప్పతిప్పలు పెట్టే ప్రమాదకరమైన సైబర్ క్రిమినల్ పాత్రలో నటుడు విక్రాంత్ మాస్సే కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు అవినాష్ అరుణ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌ను రాజ్‌కుమార్ హిరాణీ క్రియేటర్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ ఓటీటీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.



## 'భ్రమయుగం' దర్శకుడితో పృథ్వీరాజ్ కొత్త చిత్రం.. నిర్మాతగా కరణ్ జోహార్!

ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఆయనకు చెందిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'ధర్మ ప్రొడక్షన్స్' నిర్మిస్తున్న మొదటి మలయాళ చిత్రాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఒడియన్: ది ఏజ్ ఆఫ్ ఇల్యూజన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, సీనియర్ నటి మంజు వారియర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కేరళ జానపద కథల్లోని ఒక రూపాన్ని మార్చే శక్తులున్న వ్యక్తి, ఒక శక్తివంతమైన మాతృస్వామ్య కుటుంబంపై పగ తీర్చుకునే నేపథ్యంలో, నిజానికి భ్రమకు మధ్య జరిగే పోరాటంగా ఈ చిత్రం రూపొందనుంది. ధర్మ ప్రొడక్షన్స్ మరియు పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మలయాళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో పాన్-ఇండియా లెవెల్లో భారీగా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్‌ను పంచుకున్న కరణ్ జోహార్, మలయాళ సినిమా రంగంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. పృథ్వీరాజ్‌తో కలిసి మరిన్ని ప్రాజెక్ట్స్ చేయబోతున్నామని, దర్శకుడు రాహుల్ సదాశివన్ జానపద కథలను వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కించడంలో దిట్ట అని కొనియాడారు. 'భూతకాలం', 'భ్రమయుగం', 'డైస్ ఇరై' వంటి మైండ్ బెండింగ్ హారర్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సదాశివన్‌కు ఇది కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రమని చెప్పవచ్చు.

## 'కల్కి 2' లో ఆలియా భట్.. సైలెంట్‌గా షూటింగ్ కూడా పూర్తి చేసిన బాలీవుడ్ బ్యూటీ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,